ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

బుధవారం 8 మే 2024





పోస్టల్ ఓటు వేసేందుకు గుంటూరు ఉమెన్స్ కాలేజీలో బారులు తీరిన ఉద్యోగులు

పోస్టల్ పోలింగ్.. ప్రహసనం



● గుంటూరు ఏసీ కళాశాలలో క్యూ

- పోటెత్తిన ఉద్యోగులు.. ఓటింగ్‌లో గందరగోళం
- ఓటింగ్‌లో ఉద్దేశ పూర్వకంగా జాప్యం
- అస్తవ్యస్తంగా మారిన అధికారుల నిర్ణయాలు
- ఆర్వోల తీరుపై ఆగ్రహం, సిబ్బందితో వాగ్వాదం
- ఎక్కువ ఓటర్లకు తక్కువ బూత్‌లతో ఇబ్బందులు
- పోలింగ్ శాతాన్ని తగ్గించే కుట్ర అంటూ మండిపాటు
- జాబితాలో పేర్ల గల్లంతు.. దరఖాస్తు చేసినా మొండిచెయ్యే
- తాడికొండలో ఉద్యోగులను గెంటివేయించిన ఆర్వో

తెనాలి, గుంటూరు, పొన్నూరు టౌన్, నరసరావుపేట, చీరాల, బాపట్ల, మే 7: ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గిపోతుంది.. అందరూ ఓటు వేయాలని పెద్దఎత్తున ప్రచారాలు, చైతన్య సదస్సులు అధికారులు నిర్వహిస్తున్నారు. అయితే తమ తోటి ఉద్యోగులు ఓటు వేసేందుకు వచ్చినా వారికి ఆ అవకాశం లేకుండా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ప్రహసంగా మార్చారన్న విమర్శలు వస్తున్నాయి. తొలి రోజు తక్కువ మంది ఓటర్లు ఉండటంతో ఎటువంటి అవాంతరాలు ఎదురుకాలేదు. మంగళవారం చోటుచేసుకున్న పరిణామాలు చూస్తే కావాలనే ఉద్యోగ ఓటర్లకు ఇబ్బందులు సృష్టించారా అన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పోలింగ్ ప్రక్రియ ప్రారంభంలోనే జాప్యం చేశారు. ఇక ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కేంద్రాల ఏర్పాటులోనూ నిర్లక్ష్యం చూపారు. కనీస సౌకర్యాలు కూడా చాలాదగ్గర్ల కల్పించలేదు. బ్యాలెట్ ఓట్ల అమ్మకాలు జరగకుండా ఎన్నికల సంఘం తీసుకున్న కొత్త నిర్ణయాలు ఉద్యోగులకు అగ్ని పరీక్షగా మారాయి. గతంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఉద్యోగులు పెద్దగా ఆసక్తి చూపేవారు కాదు. అభ్యర్థులే పోస్టల్ బ్యాలెట్ సేకరించి వినియోగించుకునేందుకు ప్రయత్నాలు చేసేవారు. అయితే గడిచిన ఐదేళ్లలో చోటుచేసుకున్న పరిణామాలతో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొంది. దీంతో ఈ దఫా ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉద్యోగులు ఉన్న నేపథ్యంలో ఎన్నికల అధికారులపై అధికార పార్టీ నేతలు, అభ్యర్థులు ఒత్తిడిలేవడంతో వారు రెండు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణలో దురుద్దేశపూరక వైఖరి అవలంబించారని ఉద్యోగులు వాపోయారు. తమ ఓటుకు సంబంధించి ఉద్యోగులు రెండు రోజుల నుంచి ఫిర్యాదులు చేస్తున్నా అధికారుల్లో చలనం లేదు. మంగళవారం పరిణామాలను దృష్టిలో ఉంచుకుని బుధవారమైనా అదనపు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతే కాక మరో రోజు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. బుధవారం పోలీసులకు అవకాశం కల్పించారు. అయితే ఎక్కువ మంది ప్రధాని నరేంద్ర మోదీ పర్య టన బందోబస్తు ఉండడంతో గురువారం కూడా వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎ న్నికల అధికారులు, సిబ్బంది తీరు వల్ల అనేకమంది తమ ఓటు హక్కు వినియోగించుకోలేక పోయారు. తమ వద్ద ఓటు లేదంటూ వెనుక్కు తిప్పి పంపారు. ఈనేపథ్యంలో గురువారం కూడా అవకాశం కల్పించి ప్రతి ఒక్క ఉద్యోగి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉంది.

దరఖాస్తు చేసుకున్నా ఓట్లు గల్లంతు

విధుల నిమిత్తం బాపట్ల జిల్లాలో ఉంటూ మరో జిల్లా పరిధిలో ఓటు ఉన్న వారికి ఇక్కడి జిల్లా కేంద్రాల్లో ఓటు వేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. అయితే తమపేరు లేదని ఉద్యోగులు వాపోతున్నారు. జిల్లా మొత్తానికి బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 3,527 మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉంది. అయితే ఓటు హక్కు వినియోగం కోసం వచ్చిన పలువురు ఉద్యోగులకు జాబితాలో పేరు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలిలో ఓటు హక్కు ఉన్న ఓ ఉద్యోగి విధి నిర్వహణ బాపట్ల జిల్లా వేమూరులో చేస్తుండడంతో ఓటు వినియోగానికి మంగళవారం బాపట్లకు రాగా జాబితాలో పేరు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఫాం 12 దరఖాస్తు చేసినా జాబితాలో పేరు లేకపోవడం ఏమిటని వాపోయారు. ఇదే రీతిన పలువురి ఓటు గల్లంతుకాగా వారి కోసం ఓ రిజిష్టర్ ఏర్పాటు చేశారు. ఈ జాబితాలో వంద వరకు నమోదు చేసుకున్నారు. ఫాం12 దరఖాస్తు చేసినా పేరు ఎందుకు లేదనే ప్రశ్నకు ఆర్వోల నుంచి సమాధానం కరువైంది. పోలీసు బలగాలు సరిపడా లేని జిల్లాల్లో ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు వినియోగించుకుంటున్నారు. బాపట్ల జిల్లాలో 650 మంది క్యాడెట్లు ఎన్నికల విధుల్లో పాల్గొననడానికి అనుమతి తెలిపారు. వీరికి కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి. అయితే కేవలం 150 మందికి మాత్రమే పోస్టల్ ఓటు వచ్చింది. వేరే జిల్లాలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ క్యాడెట్లు ఓటుకు దూరమయ్యారు.

ఫెసిలిటేషన్ సెంటర్లపై నిర్లక్ష్యం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సందర్భంగా 2019 నాటి సంఘటనలు పునరావృతం అయ్యాయి. ఫెసిలిటేషన్ సెంటర్లలో అరకొర వసతులు, ఓటర్లకు తగినట్లుగా కౌంటర్లు లేకపోవడం వంటివి తిరిగి చోటు చేసుకున్నాయి. దీంతో ఉదయం 8 గంటలకు క్యూలైన్‌లోకి వెళ్లిన ఓటరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి బయటకు రావడానికి మధ్యాహ్నం 2 గంటల వరకు సమయం పడుతుందని ఉద్యోగులు వాపోయారు. వేల సంఖ్యలో ఓటర్లున్న నియోజకవర్గాల్లోనూ ఫెసిలిటేషన్ సెంటర్‌లో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయలేదు. తొలి రెండు రోజులు కేవలం పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు పోస్టల్ బ్యాలెట్ కావడం వలన పెద్దగా సమస్యలు రాలేదు. ఇందుకు కారణం వారి సంఖ్య చాలా తక్కువ. మంగళవారం ఒక్కో సెంటర్‌కి వేల సంఖ్యలో ఓటర్లు తరలివచ్చారు. వారిని అదుపు చేయలేక అధికార యంత్రాంగం చేతులెత్తేసింది. ప్రత్యామ్నాయంగా ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నాలుగైదు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోలేదు. గత నెల 10వ తేదీనే 'పోస్టల్ బ్యాలెట్లు... పాట్లు' అనే శీర్షికతో 2019లో ఫెసిలిటేషన్ సెంటర్లలో జరిగిన గందరగోళంపై కథనాన్ని ప్రచురించింది. అయినప్పటికీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడంలో వైఫల్యం చెందారు. ఈ కారణంగానే మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పలు ఫెసిలిటేషన్ సెంటర్లలో తీవ్ర గందరగోళం తలెత్తింది.

కుట్రలపై అనుమానాలు

ప్రభుత్వ ఉద్యోగుల్లో 90 శాతం అధికార పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలో వారు తమ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు వేస్తారనే భావనలో వైసీపీ నేతలున్నారు. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత ఎక్కువ మందిని ఓటుకు దూరం చేసే కుట్రలో భాగంగానే పోస్టల్ బ్యాలెట్‌లో గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్నారా అన్న అనుమానాలు ఉద్యోగుల నుంచే వస్తున్నాయి. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మొదలైన దగ్గర నుంచి ఓటింగ్‌లో అవాంతరాలపై ఉద్యోగులు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. దరఖాస్తు చేసుకున్నా జాబితాలో ఓటు లేకపోవడం, ఫెసిలిటేషన్ కేంద్రాలు తగినన్ని ఏర్పాటు చేయకపోవడం, ఓటు విషయంలో గందరగోళం తదితరాలపై కనీస చర్యలు లేవు. మరోవైపు ఆయా కేంద్రాల వద్ద వైసీపీ ప్రలోభాల పర్వం నడుస్తూనే ఉంది. గతానికి భిన్నంగా ఈ సారి ఎన్నికల్లో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం అత్యధికంగా ఫాం 12 దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఓటింగ్ శాతాన్ని తగ్గించడానికి ఎన్నికల అధికారుల ద్వారా వైసీపీ నాయకులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని సమాచారం. దీంతో ఫెసిలిటేషన్ కేంద్రాలకు వచ్చి వారు ఓటు వేయకుండా చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇబ్బందులకు గురి చేసి ఓటింగ్‌కు దూరమయ్యేలా చేయాలనే కుట్రలో భాగమే ఇదంతా అని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అరకొర ఏర్పాట్లతో పాటు ఎన్నికల అధికారులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ ఓటు ఎక్కడ ఉందో చెప్పకుండా ఇబ్బందికి గురిచేస్తున్నారని ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఒక్కో ఉద్యోగి రెండు రోజులుగా రెండుమూడు పోలింగ్ సెంట ర్లకు వెళ్లి తమ ఓట్లను వెతుక్కోవాల్సిన పరిస్థితి కల్పించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గుంటూరు ఫోన్ లైట్ కాంతిలో ఓటు వినియోగించుకుంటున్న ఉద్యోగులు



బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఉద్యోగులు

తెనాలిలో బేరసారాలు

తెనాలిలో పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం అధికార పార్టీ నాయకులు మంగళవారం రోజంతా బేరసారాలు చేపట్టారు. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో పది మందికి పైగా ఏజంట్ల పేరుతో వైసీపీ నాయకులు ఉండి బేరాలు చేస్తూనే ఉన్నారు. అయితే పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు నగదు తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. గత ఎన్నికల్లో రూ.2 వేలకు కక్కుర్తి పడితే లక్షల్లో నష్టం తెచ్చారని, ఈ సారి మోసపోలేమని వారిముఖంపైనే తేల్చి చెప్పారు.

నరకం చూపారు..

ఓటు హక్కు వినియోగించుకునేందుకు కసిగా కదం తొక్కిన ఉద్యోగులకు ఎన్నికల అధికారులు నరకం చూపించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల్లో అత్యధిక మంది గుంటూరు పశ్చిమలో నివాసం ఉంటున్నారు. వారిలో ఎక్కువ మందికి ఓటు ఎక్కడ ఉందనే విషయంపై సోమ, మంగళవారాల్లో అధికారులు గందరగోళం సృష్టించారు. అక్కడికి ఇక్కడికి అంటూ తిప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. ఇక పలు నియోజకవర్గాల్లో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. కసిగా ఉన్న ఉద్యోగులు ఉదయమే వచ్చి పడిగాపులు కాశారు. తీరిగ్గా వచ్చిన అధికారులు ఆ తర్వాత కూడా తీవ్ర జాప్యం చేస్తూ వచ్చారు. ఉద్యోగ ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కౌంటర్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో క్యూల్లో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఉదయం 7 గంటలకు కేంద్రం వద్దకు వచ్చిన ఉద్యోగులు సాయంత్రం 4 వరకు కూడా ఓటును వినియోగించుకోలేకపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనారోగ్య సమస్యలున్న వారు గంటలకొద్ది వేచి ఉండలేక, ఓటు వేయకుండా వెనుతిరగలేక సతమతమయ్యారు. వారే ఎదురు చూసి వెనక్కి వెళ్ళిపోతారులే అనే ఉద్దేశంగా పలు కేంద్రాల వద్ద పోలింగ్ వ్యవహారం సాగినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. అయినా మెజారిటీ సంఖ్యలో ఉద్యోగులు నిరీక్షించి మరీ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. గుంటూరు పశ్చిమలో రాత్రి 9 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ సాగింది.

ఓటేసే వరకు వెళ్లం..

ఓటు హక్కు కల్పించండి.. ఓటు వేసే వరకు వెళ్లేది లేదు.. అని తాడికొండకి సంబంధించి లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్రంలో ఉద్యోగ ఓటర్లు ఆందోళనకు దిగారు. మంగళవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ ప్రక్రియ 11 గంటలకు ప్రారంభమైంది. తొలుత ఓట్లు ఉన్నాయని చెప్పి తీరా సాయంత్రం 5 గంటలకు ఓటు లేదు.. మీమీ నియో జకవర్గాలు, పనిచేసే చోటే ఓట్లు వేసుకోవాలని ఆర్వో గంగరాజు చెప్పటంతో ఉద్యోగులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి వర్షం పడు తున్న ఉద్యోగులు వర్షంలోనే నిల బడి ఓటు కోసం అభ్యర్థించారు. ఓ సందర్భంలో ఉద్యోగులను పోలీ సులు చేత బయటకు గెంటివేయించారు. దీంతో ఉద్యోగులు ఆందోళన చేశారు. తాడికొండ పరిధిలోని వారికి కూడా ఓటు లేదని చెప్పడంతో తాము ఎక్కడికి వెళ్లి వినియోగించుకోవాలో చెప్పాలని ఆర్వోపై మండిపడ్డారు. మీడియా ప్రతినిధులను పోలింగ్ కేంద్రం వద్దకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఓటు వేసే వెళ్తామని ఉద్యోగులు భీష్మించారు. గుంటూరు జిల్లాలో పని చేసే ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలన్న కలెక్టర్ ఆదేశాలతో ఉద్యోగులు శాంతించారు.

గుంటూరు పశ్చిమలో పరీక్ష

గుంటూరు లోక్‌సభ పరిధిలో 20,755 మంది పోస్టల్ ఓటర్లు ఉండగా ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఆ స్థాయిలో ఏర్పాట్లు చేయలేదు. పలు కేంద్రాల్లో సాధారణ పోలింగ్ మాదిరిగా వేల మంది ఓటు వేసేందుకు రాగా గంటల తరబడి ఎండలోనే క్యూలైన్లలో ఉండాల్సి వచ్చింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి మహిళా కాలేజీ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మధ్యాహ్నం 11 గంటల వరకూ ప్రారంభం కాలేదు. 6 వేల మంది ఓటర్లున్న నియోజకవర్గంలో మూడు కౌంటర్లే ఏర్పాటు చేయడంపై ఆర్వో రాజ్యలక్ష్మిపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి గమనించిన టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి, నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిస్థితిని వివరించడంతో అదనపు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇక టెంట్లు వేయకపోవడంతో భారీ సంఖ్యలో తరలివచ్చిన ఓటర్లు ఎండలోనే నించోవాల్సి వచ్చింది. ఇలాగే జాప్యం జరిగితే సగం మంది కూడా ఓటు హక్కు వినియోగించుకోలేరని చెబుతున్నారు. ఓటింగ్ శాతాన్ని తగ్గించాలనే కుట్రతోనే అధికార పార్టీ మంత్రి విడదల రజనీ కుట్రలు పన్నుతోందని పలువురు ఆరోపించారు. పోలింగ్ కేంద్రంలోకి ఆయా అభ్యర్థులతో పాటు ఏజెంట్లకు మాత్రమే అవకాశం ఉన్నప్పటికీ వైసీపీ అభ్యర్థి విడదల రజిని వెంట ఏజెంట్లతో పాటు పార్టీ నాయకులు కూడా గుంపుగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లారు. పోలీసులు ఎటువంటి అభ్యంతరం చెప్పలేదు.

సదా.. మీ సేవలో

- ప్రజా సేవకోసమే మాతృభూమికి వచ్చాను..
- నా డబ్బును కాదు.. నా క్యారెక్టర్ చూసి భయపడుతున్నారు..
- ఐదేళ్లుగా ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారు
- జగన్ అంటేనే భయపడిపోతున్నారు
- ఇంత ప్రజా వ్యతిరేకత మూటగట్టుకొన్న ప్రభుత్వాన్ని చూడలేదు
- భారీ మెజార్టీలతో టీడీపీ అభ్యర్థుల గెలుపు ఖాయం
- ఉద్యోగులు 90 శాతం మాకే ఓట్లు వేస్తున్నారు



8లో..

● ఆంధ్రజ్యోతితో టీడీపీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

చెలరేగిపోతోన్న వైసీపీ మూకలు



నరసరావుపేట టౌన్, గురజాల టౌన్, ఈపూరు, పిడుగురాళ్ల, మే 7: పోలింగ్ సమయం సమీపిస్తోన్నది. ప్రచారానికి నాలుగు రోజులే గడువు. ఆరో రోజున పోలింగ్ జరగనున్నది. ఎక్కడికక్కడ ప్రచారాలు ఊపందుకున్నాయి. టీడీపీ అభ్యర్థులు జోష్ మీద ఉండగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో వైసీపీ మూకలు చెలరేగిపోతున్నాయి. టీడీపీ ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వారే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు దాడులు చేస్తున్నాయి. సోమవారం నరసరావుపేటలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం వద్ద జరిగిన దాడి ఘటన మరువక ముందే మంగళవారం స్థానిక బాబాపేటలో వైసీపీ రౌడీలు పేట్రేగిపోయారు. టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు మానేడి మోహనరావు ఇంటిపై పెట్రో బాంబులు, రాళ్లు, కర్రలు, రాడ్లతో వైసీపీ నేతలు దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. దాడిలో మోహనరావు, ఆయన బంధువులు అరుణ, కుంకు వెంకటకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు పరామర్శించారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దాడులకు ఉసికొల్పుతున్నారని అరవిందబాబు ఆరోపించారు.

దైదలో వైసీపీ మూకల బీభత్సం

టీడీపీ నేతల ప్రచారంలో పాల్గొని ఇళ్లకు వెళ్తున్న వారిపై కాపుకాచి వైసీపీ మూకలు దాడి చేసిన ఘటన సోమవారం రాత్రి మండలంలోని దైదలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తండ్రీ కొడుకులు కాలెంకాయల వెంక య్య, శ్రీనులు కూటమి తరపున జరిగిన ఎన్నికల ప్రచారం లో పాల్గొని ఇంటికి వస్తుండగా వారింటి సమీపంలో కాపు కాసి ఉన్న వైసీపీ రౌడీ మూకలు జై జగన్ అంటూ కవ్వింపునకు దిగారు. వెంకయ్య వారి వద్దకు వెళ్లి మా ఇంటి ఎదురుగా మద్యం తాగడం ఏమిటి.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలన్నారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ మూకలు ఇనుప రాడ్లతో వెంకయ్యపై దాడి చేసి రోడ్డుపై ఈడ్చుకెళ్లారు. వెంకయ్య కుమారుడు శ్రీను అడ్డుకోబోగా అతడిపైన వరుసకు సోదర య్యే పగడాల వెంకట్రావమ్మపై కూడా దాడి చేశారు. గ్రామ స్తుల రాకతో వైసీపీ మూకలు పరారయ్యాయి. గాయపడిన వారిని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కూట మి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అర్ధరాత్రి 12 గంటల సమయంలో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని బాధితులను పరామర్శించారు. శ్రీనుకు బలమైన గాయం కావడంతో అంబులెన్స్‌లో నరసరావుపేటకు పంపారు.



బాధితులను పరామర్శిస్తున్న యరపతినేని

దాడి సమయంలో కానరాని పోలీసులు

దైద ఫ్యాక్షన్ గ్రామం. గ్రామంలో నలుగురు పోలీసులతో పికెట్ ఉంది. గ్రామంలో ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. అయితే దాడి సమయంలో పోలీసులు కనిపించలేదు. దాడి రాత్రి 11 గంటలకు జరిగినా అర్ధ రాత్రి 12:30 గంటల వరకు కూడా పోలీసులు వైద్యశాలకు చేరుకోలేదు. అనంతరం బాధితుల వద్ద నుంచి ఫిర్యాదు స్వీకరించారు. వైసీపీకి చెందిన తెల్లమేకల చక్రవర్తి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, గుండెబోయిన సతీష్‌లను అరెస్టు చేసినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

ముస్లింల కోసం అనేక పథకాలు

- కూటమికి మద్దతిచ్చి అభ్యర్థులను గెలిపించాలి
- చీరాలలో శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్

చీరాల, మే 7: రాష్ట్రంలో ముస్లింల సంక్షేమం టీడీపీ అనేక పథకాలు ప్రవేశపెట్టిందని శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఎస్.షరీఫ్ తెలిపారు. చీరాలలో మంగళవారం జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అధికార పార్టీ అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా వచ్చే ఎన్నికల్లో ముస్లింలు అందరూ టీడీపీ కూటమికి మద్దతిచ్చి అభ్యర్థులను గెలిపించాలని పిలుపిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించాలని కోరారు.

అండగా ఉంటాం

మత్స్యకారులకు, మహిళలకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య చెప్పారు. వేటపాలెం మండలం రామాపురంలో మంగళవారం పర్యటించిన వారు మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేటపాలెంలో నిర్వహించిన మహిళా గళం కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ మాట్లాడుతూ కూటమి అభ్యర్థులకు మహిళలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎం కొండయ్య, ఆయన కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న షరీఫ్, కూటమి అభ్యర్థులు కొండయ్య, తెన్నేటి కృష్ణప్రసాద్

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.3

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

గుంటూరు ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. గుంటూరు ఈస్ట్				
2. గుంటూరు వెస్ట్				
3. తాడికొండ				
4. ప్రత్తిపాడు				
5. మంగళగిరి				
6. తెనాలి				
7. పొన్నూరు				
8. బాపట్ల				
9. రేపల్లె				
10. వేమూరు				
11. మాచర్ల				
12. గురజాల				
13. వినుకొండ				
14. చిలకలూరిపేట				
15. నరసరావుపేట				
16. పెదకూరపాడు				
17. సత్తెనపల్లి				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : శివశంకరీ దేవాలయం దగ్గర, వెంగళాయపాలెం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా



రోడ్‌షోలో ప్రజలకు అభివాదంచేస్తున్న పెమ్మసాని, నరేంద్రకుమార్

ముస్లింల హక్కులకు భంగం కలగనీయం

- గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్
- నరేంద్రకుమార్‌తో కలసి పొన్నూరులో రోడ్ షో
- వర్షంలోనూ అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

పొన్నూరుటౌన్, మే7: ముస్లింలు, క్రైస్తవుల హక్కులకు భంగం కలిగితే చూస్తూ ఊరుకోబోమని కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, ధూళిపాళ్ళ నరేంద్ర స్పష్టం చేశారు. మంగళవారం పొన్నూరు పట్టణంలో కూటమి అభ్యర్థుల రోడ్ షో జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఐలాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ పొన్నూరు గడ్డలో పుట్టిన ఆచార్య ఎన్జీరంగా రైతుల కోసం అహర్నిశలు పాటుపడ్డారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుడి ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకొస్తుందని ఆరోపించారు. ఈ చట్టం ద్వారా ప్రజల భూములు, పొలాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పొన్నూరులో అక్రమ పాలన సాగిందని ఆరోపించారు. 700 ఎకరాలో అక్రమ మైనింగ్ సాగించి వందల కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టారు. ముస్లిం మైనార్టీలకు మాట ఇస్తున్నామని వారి హక్కులకు భంగం కలిగితే తాను కానీ, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కానీ రాజీనామాలు చేయటానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేసారు. అబ్దుల్ కలామ్‌ను రాష్ట్రపతిని చేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు.

అరాచక పాలనకు ముగింపు పలికేందుకు ప్రజలు సిద్ధం : ధూళిపాళ్ళ

వైసీపీ అరాచక పాలనకు అంతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. ఈ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. మంత్రి అంబటి రాంబాబు క్యారెక్టర్ గురించి ఆయన అల్లుడే స్వయంగా చెప్పారన్నారు. అలాగే అయిన సోదరుడు అంబటి మురళి సత్తెనపల్లిలో చేసిన అకృత్యాల గురించి పలుమార్లు తాము నిరూపించినట్లు చెప్పారు. క్రికెటర్ అంబటి రాయుడు కుటుంబం గురించి మురళీ మాట్లాడటం విస్మయాని కల్గిస్తుందన్నారు. రాయుడు పెద్ద నాన్న అంబటి లక్ష్మణరావు న్యాయమూర్తిగా వ్యవహరించటంతోపాటు, వెల్లలూరు అభివృద్ధికి బాటలు వేశారన్నారు. అంబటి మురళి 6 నెలల ముందు మామిళ్లపల్లి వచ్చి తానేదో ఉద్ధరించటానికి వచ్చినట్లు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసన్న పాల్గొని అభ్యర్థులను అభినందించారు. కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త వడ్రాణం మార్కండేయ బాబు, షేక్ కరిముల్లా, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుధాకర్, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, తదితర్లతోపాటు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విజయవాడకు ప్రధాని రాక

- విజయవాడ మార్గంలో వాహన రాకపోకలు దారి మళ్ళింపు

గుంటూరు, మే 7 : ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ప్రధాని నరేంద్ర మోడి విజయవాడ వస్తున్నందున ఆ మార్గంలో వాహన రాకపోకలు దారి మళ్ళించినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. గుంటూరు వైపు నుండి విజయవాడ వైపు వెళ్ళు అన్ని వాహనాలను బుధవారం మధ్యాహ్నం 1.00 గంట నుండి రాత్రి 8.00 గంటల వరకు దారి మళ్లించామన్నారు. గుంటూరు నుండి విజయవాడ వైపుకు వెళ్ళు వాహనాలను బుడంపాడు అండర్ పాస్ కింద నుండి నారాకోడూరు- చేబ్రోలు పొన్నూరు - చందోలు, చెరుకుపల్లి -భట్టిప్రోలు -రేపల్లె అవనిగడ్డ -మచిలీపట్నం మీదుగా హనుమాన్ జంక్షన్ దగ్గర నేషనల్ హైవే 16 లో కలవాలని కోరారు. అలాగే గుంటూరు నుండి హైదరాబాదుకు వెళ్లే వాహనాలు చుట్టుగుంట, పేరేచర్ల -సత్తెనపల్లి- పిడుగురాళ్ల మీదుగా హైదరాబాదు వెళ్ళాలన్నారు.

మంగళగిరి సమగ్రాభివృద్ధి..

లోకేశ్‌తోనే సాధ్యం

- సూపర్ సిక్స్‌తో ప్రజలందరికీ ప్రయోజనం
- వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి
- మంగళగిరిలో లోకేశ్ కుటుంబ సభ్యుల ప్రచారం



లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన లోకేశ్ కుటుంబ సభ్యులు



మంగళగిరి సిటీ, మే7: మంగళగిరిలో భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే ప్రజలంతా నారా లోకేశ్‌కు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేశ్ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పట్టణంలోని 10, 11 వార్డుల్లో మంగళవారం లోకేశ్ కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డుల్లో ఇంటింటికీ తిరిగి కూటమి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్ కరపత్రాలను పంచుతూ ప్రచారంలో పాల్గొన్నారు. స్థానికులు పలు సమస్యలను విన్నవించగా, ఆయా సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేశ్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌లను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. లోకేశ్ కుటుంబ సభ్యులకు మంగళగిరి పట్టణ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ మనుమడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నారా లోకేశ్ గత అయిదేళ్లుగా శ్రమిస్తూ మంగళగిరి ప్రజలకు దగ్గరయ్యారని తెలిపారు. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లోకేశ్ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, తల్లికి వందనం పేరిట చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏటా రూ.15 వేలు, ప్రతి మహిళకు నెలకు రూ.1500, నిరుద్యోగులకు ఉపాధి, భృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలు లభిస్తాయన్నారు. సామాజిక భద్రతా పింఛన్లు నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, పక్షవాతం వంద శాతం వున్న వారికి రూ.పది వేల చొప్పున పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి, సంక్షేమం జాడ లేవన్నారు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదన్నారు. పోలవరం, చింతలపూడి ప్రాజెక్టులను గాలికొదిలేశారని, మూడు రాజధానుల పేరిట అమరావతిని సర్వనాశనం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్ర బాబు ముఖ్యమంత్రి కావడం ఒక్కటే మార్గ మన్నారు. ప్రజలకు మేలు చేయడం కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయని చెప్పారు. కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరిమాధవి మణి, గారపాటి శ్రీనివాస్, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, శారదా దుర్గాప్రసాద్, కవిత ప్రసాద్, మంగళగిరి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలుపాల్గొన్నారు.



మంగళగిరి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న లోకేశ్ కుటుంబ సభ్యులు

పోస్టల్ బ్యాలెట్.. రీ పోలింగ్

- పోస్టల్ బ్యాలెట్‌ల జారీలో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం
- చిలకలూరిపేట ఆర్వోకు షోకాజ్ నోటీసు.. ఏఆర్వో సస్పెన్షన్
- నేడు, రేపు రీపోలింగ్..



విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశకంర్

చిలకలూరిపేట,మే7: చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 5వ తేదీన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సందర్భంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకుగాను రిటర్నింగ్ అధికారి బీ.నారదమునికి షోకాజు నోటీస్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నాదెండ్ల తహసీల్దార్ డీవీబీ వరకుమార్‌ను సస్పెండ్ చేసినట్లు పల్నాడుజిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మంగళవారం తెలిసానే. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈనెల 8, 9 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్‌ల రీ పోలింగ్ జరుగుతుందని ప్రకటించారు. ఈనెల 5న జరిగిన పోలింగ్‌లో పోస్టల్ బ్యాలెట్‌కు బదులు ఈవీఎం పేపర్ బ్యాలెట్ ను జారీ చేశారని పేర్కొన్నారు. ఈ పోలింగ్‌లో పాల్గొన్న 1,219 మంది ఉద్యోగులు తిరిగి ఈ రెండు రోజుల్లో పోలింగ్‌కు హాజరై పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించు కోవాలని ఆయన కోరారు. నాదెండ్ల మండలం గణపవరంలోని కేబీ జిల్లాపరిషత్ హైస్కూల్ లోనే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సక్రమంగానే జరిగిందని, ఎంపీ ఎన్నికకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ విషయంలోనే ఈతప్పు జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈవిషయంపై సమాచారం అందిన వెంటనే పూర్తి పరిశీలన జరిపి ఎన్నికల సంఘానికి నివేదించామని ఆయన పేర్కొన్నారు ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు తిరిగి పోలింగ్‌జరపాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. చిలకలూరిపేటలో జరిగిన సంఘ టన నేపథ్యంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఈవీఎంలు స్ట్రాంగ్ రూముకు చేరేవరకు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని ఎప్పటికప్పుడు పరిశీలన చేయిస్తామని ఆయన పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెల్లలూరు వాసులు

అంబటి రాయుడు కుటుంబాన్ని విమర్శిస్తే సహించబోం

పొన్నూరుటౌన్, మే7: క్రికెట్‌లో రాణించటం ద్వారా వెల్లలూరికే ఖ్యాతి తెచ్చిన అంబటి రాయుడు కుటుంబాని విమర్శిస్తే సహించబోయేది లేదని వెల్లలూరు జనసేన అధ్యక్షుడు సుదావసంత్ హెచ్చరించారు. మంగళవారం వెల్లలూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ చేసిన విమర్శలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబటి రాయుడు గ్రామ శివాలయ నిర్మాణానికి రూ.కోటి ఇచ్చారని రైతులు ఇబ్బంధులు తొలగించటానికి మూడు కిలో మీటర్ల మేర మురుగు కాల్వలు తవ్వించారని, గ్రామ శ్మశాన వాటికకు రూ.10 లక్షలు, పాఠశాలల మరమ్మతులకు నిధులు, అనాధ చిన్నారుల విద్యకు నిధులు అందజేస్తున్నారని తెలిపారు. అంబటి మురళీకృష్ణ ఓటమే ధ్యేయంగా వెల్లలూరు వాసులు పనిచేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ, మండల ఉపాధ్యాక్షుడు గనిపిశెట్టి రామకృష్ణ, అంబటి శ్రీనివాసరావు, ఇమ్మడి శ్రీనివాసరావు, సూద అంకమ్మరావు, గూడపాటి కాలేశ్వరరావు, చందు డిల్లీ, ఇక్కుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మాదిగల ద్రోహి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్

కారంపూడి, మే 7: మాదిగ సామాజిక వర్గానికి సీఎం జగన్‌రెడ్డి ద్రోహం చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాదిగల ఓట్లు వేయించుకొని వారినే అణగదొక్కిన వ్యక్తి జగన్ అన్నారు. తోట త్రిమూర్తులు అనే వ్యక్తి మాదిగలకు శిరోముండనం చేయిస్తే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాల్సిందిపోయే ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చి పక్కన పెట్టుకున్నారన్నారు. ఓ ఎమ్మెల్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కారుడ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేస్తే ఆఎమ్మెల్సీకి శిక్ష విధించకుండా పార్టీలో అత్యున్నత స్థానమిచ్చి వెంటతిప్పుకుంటున్నారన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి మాదిగలంటే విశ్వాసం లేదన్నారు. మాదిగల పట్ల విశ్వాసం కలిగిన బ్రహ్మారెడ్డిని, కులమతాలకు అతీతంగా సాయం మందించే లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు. సమావేశంలో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, పంగులూరి అంజయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కటికల పేరయ్య మాదిగ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాలునాయక్, కార్యదర్శి తోట నరసింహారావు, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి బలవన్మరణం

- కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య



కిషోర్ బాబు (ఫైల్)

పొన్నూరుటౌన్, మే7: పొన్నూరు పట్టణంలో సచివాలయ ఉద్యోగిగా పనిచేస్తున్న తుల్లుమిల్లి కిషోర్ బాబు(32) మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం నిడుబ్రోలులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్దకు చేరుకున్న కిషోర్ బాబు వాటర్ వర్క్స్ సిబ్బందితో మాట్లాడుతూ చెరువులో వాటర్ లెవల్స్ పరిశీలించి నమోదు చేయటానికి వెళ్లుతున్నటుగా చెప్పి చెరువు వద్దకు వెళ్లాడు. అయితే ఎంతసేపటికి తిరిగి రాకపోవటంతో స్థానిక సిబ్బంది చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. అక్కడ చెప్పులు, ఇతర వస్తువులు ఉండటంతో అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అర్బన్ సీఐ భాస్కర్ గజ ఈతగాళ్లను రప్పించి చెరువులో వెతికారు. మధ్యాహ్నం సమయంలో కిషోర్ బాబు మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెలికితీశారు. అతనికి ఏడాది క్రితం చంద్రకళ అనే యువతితో వివాహమైంది. ఆమె కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. భార్య, భర్తలు మూడు నెలల క్రితమే బదిలీపై పొన్నూరు వచ్చారు. వారిద్దరు తరచూ ఘర్షణలు పడుతునట్లు సమాచారం. ఈ క్రమంలో సోమవారం కూడా ఘర్షణ పడిన భార్యాభర్తలు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసుకోవటంతో ఇరువురిని పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మంగళవారం ఉదయం మరోసారి పోలీస్‌స్టేషన్‌కు రమ్మని పిలవటంతో మనస్థాపానికి గురైన కిషోర్ బాబు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని బంధువులు అనుమానిస్తున్నారు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కిషోర్ బాబు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం నిడుబ్రోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమన్లు అందుకున్న పోలీసులను


ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

చుండూరు, మే 7: జిల్లా తెలుగు యువత నాయకుడు గూదేటి బాలకోటిరెడ్డిని గతంలో అక్రమంగా నిర్బంధించి హింసించిన కేసులో కోర్టు సమన్లు అందుకున్న పోలీసులను ఎన్నికల విధులకు దూరంగా ఉండాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. చుండూరుకు చెందిన జిల్లా తెలుగు యువత నాయకుడు బాలకోటిరెడ్డిని గతంలో చుండూరు ఎస్ఐ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో కేసు నమోదు చేసి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఉంచి చిత్ర హింసలకు గురి చేశారని ఆరోపించారు. దీనిపై బాధితుడు కోర్టును ఆశ్రయించగా తెనాలి 2వ అదనపు జూనియర్ సివిల్ కోర్టు పోలీసులకు సమన్లు జారీ చేసిందన్నారు. గతంలో జిల్లాలో వివిధ స్టేషన్ల పరిధిలో పనిచేసిన సీఐ రాజమోహన్, ఎస్సైలు నవీన్‌కుమార్, పి.సురేష్, జి.రాజ్యలక్ష్మి, ఎ.చంద్రశేఖర్, డి.రామకృష్ణను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని కేంద్ర ఎన్నికల కమీషన్‌ను కోరారు.

అమరావతి రైతులను రోడ్డు పాలు చేశారు

- 1603వ రోజుకు రైతుల ఆందోళనలు



వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే7: మూడు ముక్కలాటతో రాజధాని అమరావతి రైతులను రోడ్డు పాలు చేశారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల ఆస్తులను సీఎం జగన్‌రెడ్డి చేతుల్లో పెట్టుకోవాలని చూస్తున్నాడని అమరావతి నిర్మాణానికి 33వేల ఎకరాల భూములను త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ ధర్నా శిబిరాలు, ఇళ్ల వద్ద నుంచి రైతులు , రైతు కూలీలు మహిళలు చేస్తున్న ఆందోళనలు నిరసన దీక్షలు మంగళవారం నాటికి 1603వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా పలువురు మహిళా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసిన వైసీపీని ఈ ఎన్నికలలో తరిమి కొట్టాలన్నారు. అభివృద్ధికి తిలోదకాలిచ్చి వినాశనానికి ద్వారాలు తెరిచిన వైసీపీని శాశ్వతంగా ఇంటిలో కూర్చోబెట్టాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు.



సభాస్థలి పరిశీలనలో జూలకంటి బ్రహ్మారెడ్డి, మధుబాబు

11న చంద్రబాబు మాచర్లకు రాక

- సభాస్థలిని పరిశీలించిన బ్రహ్మారెడ్డి, మధుబాబు

మాచర్లటౌన్, మే7: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 11వ తేదీన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్లకు రానున్నారు. మంగళవారం కూటమి అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబులు స్థలాన్ని పరిశీలించారు. రింగురోడ్డు, చిన కాన్వెంట్, అంబేడ్కర్ సెంటర్ ప్రాంతాల్లో స్థలాన్ని పరిశీలించి అనువైన ప్రదేశంపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, బండారు నాగేశ్వరరావు, మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, వీరు, లింగయ్య, గుత్తికొండ సత్యనారాయణరెడ్డి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



వేమవరం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న లావు మేఘన

మచ్చలేని నాయకుడు శ్రీకృష్ణదేవరాయలు

- పల్నాడులో విద్య, వైద్యం, సాగునీటికి అవిరళ కృషి చేశారు
- ఎన్నికల ప్రచారంలో ఎంపీ లావు సతీమణి మేఘన

మాచవరం, మే 7: గత ఐదేళ్లలో నరసరావుపేట ఎంపీగా పనిచేసి అనేక రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అవినీతి మచ్చలేని నాయకుడు శ్రీకృష్ణదేవరాయలు అని ఆయన సతీమణి మేఘన తెలిపారు. నరసరావుపేట ఎంపిగా పల్నాడు ప్రాంతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అనేక రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత శ్రీకృష్ణదేవరాయలుకే దక్కుతుందని స్పష్టం చేశారు. మంగళవారం మాచవరం మండలం వేమవరం గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్నాడుప్రాంతంలో వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి, పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణానికి, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్రంతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారన్నారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక వ్యక్తి చేతనైనా తన భర్త అవినీతిపరుడని చెప్పిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటారని ఆమె సవాల్ విసిరారు. పల్నాడు ప్రాంతంలోని అనేక గ్రామాలలో సొంత నిధులతో రైతులకు సంబంధించిన పొలాల లింకురోడ్లు అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వ, పార్టీపరంగా వ్యక్తిగతంగా అనేకమందికి సహాయ సహకారాలు అందించారన్నారు. శ్రీకృష్ణదేవరాయలు పల్నాడుప్రాంతంలో అందరి మన్ననలను, మనసులను గెలిచారని తెలిపారు. ఆమె ప్రచారకార్యక్రమానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుదె లక్ష్మీనారాయణ, మండల జనసేన అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కొలగాని శివ, ఏసుపొంగు ఆనందరావు, మీసాల నాగేశ్వరరావు, గోళ్ల గంగాధర్, అట్లూరి అంజిరెడ్డి, పొదిల నరసింహారావు, కామిశెట్టి సైదయ్య, మోమిన్ సైదావలి, పంపనీడి పుల్లయ్య, మద్దిరాల రమేష్, గెల్లా నాగేశ్వరరావు, గెల్లా ఆదాం, ఆతుకూరి శ్రీనివాసరావు, పూసల సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

అమరావతి, పోలవరం విధ్వంసకులను ఓడిద్దాం

- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు

అచ్చంపేట, మే 7: అమరావతి విధ్వంసం చేసి పోలవరాన్ని అటకెక్కించిన వైసీపీ ప్రభుత్వాన్ని ఓడిద్దామని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పెదకూరపాడు నియోజక వర్గంలో ఎమ్మెల్యే శంకరరావు ఓటమి తప్పదని, అందుకే అయన ప్రచారం కూడా మాని వేశాడని విమర్శించారు కుటుంబాల్లో కలహాలు సృష్టిస్తున్నాడని, ఆయన కుట్రలు పని చేయవన్నారు. అమరావతి నిర్మాణం టీడీపీతోనే సాధ్య మవుతుందన్నారు. జగన్ నేర వ్యవహారాలను అమలు చేస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డిని విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లల్లో కోట్లాది రూపాయల సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించారని, టీడీపీ అధికారంలోకి రావటంతో రద్దయిన 27 పథకాలను పునరుద్దరిస్తామని మాణిక్యరావు అన్నారు. సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు, ఏసుపోగు నాగయ్య, గాలి శశిధర్, డి.అశోక్, చిలకా లక్ష్మయ్య పాల్గొన్నారు.

జగన్‌ను ఇంటికి సాగనంపాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

పెదకూరపాడు, మే 7: ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చాక ప్రజలను నమ్మించి జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. పెదకూరపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో బీసీలపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని అన్నారు. ఈ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు వైసీపీ ప్రభుత్వం 8.34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 పదవులు బీసీలకు దూరం చేశారని అన్నారు. బీసీలను దగా చేసిన జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మోదుగుల చంద్రశేఖర్, డాక్టర్ అవ్వారు ప్రసాద్, కోరంపల్లి నరేంద్ర తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాష్యం నరసయ్య, మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు తదితరులు ఉన్నారు.

గుంటూరు మీదగా ప్రత్యేక రైళ్లు

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు డీఆర్ఎం ఎం.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెంబర. 08323 సంబల్‌పూర్ - కాచీగూడ రైలు ఈ నెల 13, 20 తేదీల్లో రాత్రి 9 గంటలకు బయలుదేరి గుంటూరు, సత్తెనపల్లి, నడికుడి మీదగా మరుసటి రోజు మధ్యాహ్నం 1.30కి గుంటూరు, రాత్రి 9.50కి కాచీగూడ చేరుకొంటుంది. నెంబరు. 08324 కాచీగూడ -సంబల్‌పూర్ ప్రత్యేకరైలు ఈనెల 14,21 తేదీల్లో రాత్రి 11.20 గంటలకు బయలుదేరి మరుసటి రోజు వేకువజామున 4.35కి గుంటూరు, రాత్రి 11.45కి సంబల్‌పూర్ చేరుకొంటుంది. నెంబరు 07387 హుబ్లీ-నారాల గన్ ప్రత్యేక రైలు ఈనెల8నుంచి జూన్ 5వరకు ప్రతీ బుధవారం మధ్యాహ్నం 12.05కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక గురువారం 1.40కి గుంటూరు, శుక్రవారం రాత్రి 11 గంటలకు నారాలగన్ చేరుకొంటుంది. నెంబరు. 07388 నారాలగన్ - హుబ్లీ రైలు ఈ నెల 11 నుంచి జూన్ 8వ తేదీ వరకు ప్రతీ శనివారం రాత్రి 11 గంటలకు బయలుదేరి సోమవారం రాత్రి 8.50కి గుంటూరు, మంగళవారం ఉదయం 9గంటలకు హుబ్లీ చేరుకొంటుంది. నెంబరు. 07188 సికింద్రాబాద్ - కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు ఈ నెల 14వ తేదీ మంగళవారం ఉదయం 8గంటలకు బయలుదేరి పిడుగురాళ్ల, సత్తెనపల్లి మీదగా మధ్యాహ్నం 12.30కి గుంటూరు, సాయంత్రం 6.45కి కాకినాడ టౌన్‌కు చేరుకొంటుంది.

67,776 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 70,843 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 67,776 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 55,550 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	18000
నెంబరు. 5	9000	14000
273	10000	13500
341	8500	16500
4884	9000	13000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20300
బ్యాడిగి	9000	15500
దేవనూరు డీలక్స్	9000	15000
తెల్లకాయలు	5000	11000

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.65
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161, 172
చికెన్ విత్ స్కిన్	292.00
చికెన్ స్కిన్ లెస్	302.00

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



ఓటర్లకు సూచనలు చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల,మే 7 : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఇతర జిల్లాల ఓటర్ల కొరకు ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా మంగళవారం పరిశీలించారు. ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి ఉండి బాపట్ల జిల్లాలో ఉద్యోగాలు చేస్తున్న వారి కోసం మంగళ, బుధవారాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఇక్కడ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాలు నుంచి వచ్చిన ఓటర్లకు బాపట్ల ఆర్వో, జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ సరైన సమాచారం ఇచ్చి వారి అనుమానాలను నివృత్తి చేశారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించి ఓటర్లకు, సిబ్బందికి పలుసూచనలు చేశారు. ఓటింగ్ సరళి అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

తొలిరోజు 2,605 ఓట్లు వినియోగించుకున్న ఉద్యోగులు

బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో సాయంత్రం 6 గంటల వరకు ఉద్యోగులు పోస్టల్ ఓట్లు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఇక్కడ మొత్తం 3,531 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉండగా 2,605 మంది ఓటు వేశారు. అందులో పురుషులు 1607 మంది కాగా స్త్రీలు 998 మంది ఉన్నారు. మొత్తం 74 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా మిగిలినవారు బుధవారం ఓటు వేసే అవకాశం ఉంది.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్

రేపల్లె, మే 7 : తీరప్రాంతంలోని రేపల్లె నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రణాళికబద్ధమైన ఏర్పాట్లు చేయటం జరిగిందని బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. మంగళవారం రేపల్లె మండలం పేటేరు, రేపల్లె పట్టణంలోని ఏబీఆర్ డిగ్రీ కళాశాల, ఆర్డీవో కార్యాలయంలోని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు, తాగు నీరు, అవసరమైన బూత్‌ల్లో బారికేడ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హేలా షారాన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

తీరంలో.. వినూత్న ప్రచారం

● సూర్యలంక తీరంలో తెన్నేటి బృందం సందడి

బాపట్ల, మే 7: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థిగా బాపట్ల నుంచి పోటీ చేస్తున్న తెన్నేటి కృష్ణప్రసాద్ విజయం కోరుతూ ఆయన భార్య తెన్నేటి శిరీషాకుమారి, కుమార్తెలు రష్మి, రమ్య వారి కుటుంబ సభ్యులతో కలిసి సూర్యలంక సముద్రతీరంలో వినూత్న ప్రచారం చేశారు. జెండాలు పట్టుకొని పర్యాటకుల మధ్య నడుస్తూ చంద్రబాబుకు జేజేలు కొడుతూ కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. మంగళవారం ఉదయం నుంచి పర్యాటకులను ఆకర్షిస్తూ ఓట్లు అడుగుతూ సంతోషంగా, సరదాగా గడిపారు. ఓవైపు ఎగసిపడుతున్న సముద్ర కెరటాలు మరోవైపు రెపరెపలాడుతున్న పసుపు జెండాలు కనువిందు చేశాయి. వీరిని చూచిన పర్యాటకులు వారితో కలిసి జెండాలు పట్టుకొని సముద్రస్నానాలు ఆచరిస్తూ జై తెలుగుదేశమంటూ నినదించారు. తెలుగుదేశం టీషర్టులు ధరించిన తెన్నేటి కృష్ణప్రసాద్ కుటుంబ సభ్యులు డ్యాన్సులు వేస్తూ సందడిచేశారు. ఆ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా సంఘీభావం ప్రకటిస్తూ పలువురు వారితో కలిసి వచ్చారు.



జెండాలు చేతబట్టి చంద్రబాబుకు జేజేలు పలుకుతూ డ్యాన్స్ చేస్తున్న ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ భార్య శిరీషాకుమారి, కుమార్తెలు రమ్య, రష్మి, కుటుంబ సభ్యులు

యానాదులను అన్నివిధాలా ఆదుకుంటాం : తెన్నేటి రమ్యకృష్ణ

బాపట్ల, మే 7 : పార్లమెంట్ నియోజకవర్గంలోని యానాదుల కుటుంబాలకు రక్షణ కవచంగా ఉండి అన్నివిధాలా ఆదుకుంటామని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ కుమార్తె తెన్నేటి రమ్యకృష్ణ తెలిపారు. బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరంలోని యానాదుల కుటుంబాలను యానాదుల హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరువీధుల శంకరప్రసాద్‌తో కలిసి మంగళవారం ఆమె సందర్శించారు. అక్కడ వారి స్థితిగతులు, ఆర్థిక ఇబ్బందులు, విద్యుత్ ఇబ్బందులు, మరుగుదొడ్లు లేకపోవటం వంటి సమస్యల గురించి వివరించారు. దీనిపై స్పందించిన ఆమె రాబోయే రోజులలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి గృహాలు నిర్మించి రుణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. యానాదుల కుటుంబాల వారు రమ్యకృష్ణను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొప్పలపూడి రామ్మోహనరావు తదితర నాయకులు ఉన్నారు.

తెలుగుదేశం విజయానికి కృషి చేస్తాం

బాపట్ల, మే 7 : బాపట్ల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీరాల గోవర్ధన రెడ్డి గ్రామగ్రామాన్ని సందర్శిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం రామ్‌నగర్‌కు వెళ్ళి అక్కడ ప్రజలతో సమావేశమయ్యారు. గ్రామ యువత గోవర్ధనరెడ్డిని ఘనంగా సత్కరించి సన్మానించారు. తెలుగుదేశం విజయానికి కృషి చేస్తామని వారు అన్నారు. కార్యక్రమంలో సుబ్బారావు, సాంబశివరావు, పరందామయ్య శివ, మన్మధరావు, అంకయ్య, సూర్యనారాయణ, అవినాష్, ముత్తయ్య, నాగేంద్రబాబు, శ్రీను, నాగరాజు, పండు, రామయ్య, బాలాజి, గోపి తదితరులు పాల్గొన్నారు.

మండలి మాజీ చైర్మన్ షరీఫ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో మండలి మాజీ చైర్మన్ షరీఫ్

కర్లపాలెం, మే 7 : కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ సమక్షంలో మంగళవారం వైసీపీ నాయకులు మొహిద్దీన్, కరీముల్లా, షేక్ బాజీ టీడీపీలో చేరారు. వారికి షరీఫ్ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీఅధ్యక్షులు షేక్ బాజి, కర్లపాలెం ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్‌బాషా, ఖాజా, గౌస్, కనగాల బాబు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మూడు గ్రామాల్లో ఆనందబాబు ప్రచారం

కొల్లూరు, మే 7 : మూడు గ్రామాల్లో కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు బుధవారం ప్రచారం నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు షైనేని మురళీకృష్ణ మంగళవారం తెలిపారు. ఉదయం 8 గంటలకు మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో జరిగే ఎన్నికల ప్రచారంలో ఆనందబాబు పాల్గొంటారని, అనంతరం అనంతవరం గ్రామంలో సాయంత్రం 4 గంటలకు ప్రచారం నిర్వహిస్తారు. కార్యక్రమానికి టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం

బాపట్ల, మే 7 : సార్వత్రిక ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగులకు ప్రత్యేకమైన వసతులను ఎన్నికల కమిషన్ కల్పిస్తున్నట్లు స్వీప్ నోడల్ అధికారి గుణశీల తెలిపారు. అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ర్యాంప్ సౌకర్యం, వీల్‌ఛైర్ సౌకర్యం కల్పిస్తారని వివరించారు. సక్షమ్ యాప్‌లో నమోదు చేసుకున్న దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్‌లకు ఆసరా అందించేందుకు స్వచ్ఛంద సేవకుల సౌకర్యం కూడా ఏర్పాటు చేయబడునని ఆమె తెలిపారు. దీనికి సంబంధించిన స్వీప్ ఫ్లెక్సీ మంగళవారం బాపట్ల గడియార స్తంభం సెంటర్‌లో ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వై.పిచ్చిరెడ్డి, ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

బాపట్ల, మే 7 : మన్యం వీరుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం బాపట్లలోని సూర్యలంకరోడ్డులో క్షత్రీయ సేవాసంఘం వారు నిర్వహించారు. ఆయన విగ్రహానికి మంతెన ఆనందగజపతిరాజు పుష్పాంజలి ఘటించి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కె.భాస్కర్‌రాజు, జేడీ ప్రసాద్, కళ్ళం హరినాధ్‌రెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, పఠాన్ రాజేష్, బెండపూడి రాధ, కోట వెంకటేశ్వరరెడ్డి, శివాజీరాజు, ఎం.విష్ణువర్ధన్‌రాజు, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ

● నరేంద్రవర్మకు ఎంవీ రాజుపాలెం జనం నీరాజనం



వేగేశన నరేంద్రవర్మకు హారతిస్తున్న మహిళ

కర్లపాలెం, మే 7 : అన్నివర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. కర్లపాలెం పంచాయతీ పరిధిలోని ఎం.వి.రాజుపాలెంలో మంగళవారం రాత్రి చిన్నపాటి వర్షం మధ్య టీడీపీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో నరేంద్రవర్మ ముమ్మర ప్రచారం నిర్వహించారు. నరేంద్రవర్మ ఎం.వి.రాజుపాలెంకు చేరుకోగా రెడ్డికులస్తులు, ముస్లిం మహిళలు హారతులిచ్చారు. పూలజల్లులతో అడుగడుగున ఘనస్వాగతం పలికారు. మీ అభిమానం ముందు ఉరుములు, మెరుపులు ఏమిచేయవని, ప్రతి ఒక్కరు కూడా ఓటు అనే ఆయుధంతో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారంలో ముస్లింలు, రెడ్డి సోదరులంతా కదలిరావటంతో నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారం పసుపు దుండులా మారింది. నరేంద్రవర్మ, జడ్పీటీసీ వేణుగోపాలరెడ్డి, పిట్టు వంతరెడ్డిలకు గజమాలతో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నామన శివన్నారాయణ, గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్రబాబు, పఠాన్ అహ్మద్‌బాషా, మాజీ ఎంపీటీసీ షేక్ బాజి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ బాషా, గాఫూర్, కనగాల బాబు, బీజేపీనాయకులు కరీముల్లా, వెంకటకృష్ణారెడ్డి, చింతలపాటి రంగరాజు, ఏపూరి భూపతిరావు, నక్కల వెంకటస్వామి, మండలంలోని టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నరేంద్రవర్మ, వేణుగోపాలరెడ్డి, పిట్టలవసంతరెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్నగ్రామస్తులు

రాష్ట్రాన్ని గంజాయి హబ్‌గా మార్చిన జగన్

● జగన్ పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభం

● మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి ఆనందబాబు



బొద్దులూరుపాడులో ప్రసంగిస్తున్న కూటమి అభ్యర్థి ఆనందబాబు

కొల్లూరు, మే 7: జగన్ పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభమైందని మరో ఆరు రోజుల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, టీడీపీ కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని యాదవపాలెం, బొద్దులూరుపాడు గ్రామాల్లో ఆనందబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భారీ జన సందోహం నడుమ ప్రచారరథంలో రోడ్ షో ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ రెండు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్ రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశాడన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో యువతకు భవిష్యత్తు లేకుండా చేశాడని, పైగా యువతను మత్తుకు బానిసలయ్యేలా చేశారని, పరిశ్రమలు రానివ్వకుండా అడ్డుపడి నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా చేశాడని విమర్శించారు. రెండు గ్రామాల్లో ఈ ఐదేళ్లలో అభివృద్ధే కరువైందని, పైగా కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని చెప్పి మాట తప్పారని, ఇక్కడ గెలిచిన మంత్రి ఓటమి భయంతో వేరే చోటకు పరారయ్యాడని గుర్తు చేశారు. మళ్లీ తాను గెలిచి టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే రహదారులతో పాటు కమ్యూనిటీ భవనాలు, ఇతర అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ప్రచార కార్యక్రమంలో ఆనందబాబు తనయుడు డాక్టర్ అఖిలేష్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, టీడీపీ మండల అధ్యక్షుడు షైనేని మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, యలవర్తి కోటేశ్వరరావు, సుంకర రాంబాబు, కాసరనేని మోహన్, గుమ్మడి శివ, గద్దె నాగేశ్వరరావు, గోగినేని వెంకటేష్, వెలివెల శ్రీరాములు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బొందలపాటి చలమయ్య, టీడీపీ, జనసేన కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

నాయకుడంటే.. ప్రజలను అభివృద్ధి బాటలో నడిపించాలి

చుండూరు, మే 7: నాయకుడంటే ప్రజలను అభివృద్ధి బాటలో నడిపించే వాడై ఉండాలి... కానీ దోచుకుని దాచుకునే వాడై ఉండకూడదని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఉద్ఘాటించారు. మంగళవారం చినపరిమిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ మాయమాటలతో అధికారం దక్కించుకున్న జగన్ దోపిడియే పరమావధిగా పాలన సాగించాడు. మద్యం, గంజాయి, ఇసుక, డ్రగ్స్, భూ కబ్జాల మాఫియా గ్యాంగ్‌లకు రాష్ట్రాన్ని అడ్డగా మార్చేశాడని ఆనందబాబు ఆరోపించారు. చంద్రబాబు పాలనా కాలంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెడ్ల బండిలా ముందుకు సాగింది. తెలుగు వారికి ప్రపంచ స్థాయి గుర్తింపు చంద్రబాబు పాలనలో లభించింది. రాష్ట్రంలో తెలుగుదేశం చేసిన అభివృద్ధి తప్ప జగన్ చేసింది ఏమీలేదు. గత ఎన్నికల సమయంలో దశల వారీగా మద్యపానం నిషేధం చేస్తానని మాటతప్పాడన్నారు. రైతులకు, యువతకు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు, మహిళలకు అనేక వాగ్దానాలను చేసి వాటిని అమలు చేయలేని అసమర్థుడిగా జగన్ చరిత్రకెక్కుతాడన్నారు. రాష్ట్రాన్ని అప్పులతో ఆర్థిక పతనం అంచులకు నెట్టాడు. ప్రస్తుతం నియోజకవర్గంలో వైసీపీకి దిక్కుతోచక వలస వచ్చిన వ్యక్తిని కంటితుడుపు చర్యగా ఇక్కడ నిలబెట్టారు. గ్రామాల్లో కొన్ని చోట్ల వైసీపీ నాయకులు ఓటమి భయంతో రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వీటిని గమనించా సమన్వయంతో ముందుకు సాగాలని ఆనందబాబు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల మండలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చినపరిమిలో ఆనందబాబుకు హారతులు ఇస్తున్న మహిళలు

కూటమి అధికారంలోకి రాగానే 27 పథకాలు పునరుద్ధరిస్తాం

అమృతలూరు, మే 7 : దళితుల కోసం చంద్రబాబు ప్రవేశ పెట్టిన 27 పథకాలు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే ఆయా పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తామని మాజీ మంత్రి, టీడీపీ కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెదపూడి, మోపర్రు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆనందబాబుకు అడుగడుగునా జనం నీరాజనాలు, మహిళలు హారతులు ఇచ్చి స్వాగతించారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, తాను మంత్రిగా ఉన్న సమయంలో ఈ గ్రామాల్లో రూ.కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేయించానన్నారు. 2019లో తనపై గెలిచిన వ్యక్తి మంత్రి అయి కూడా ఈ గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని, పైగా ఎన్నికలకు ఆరు నెలల ముందు ఇక్కడ పోటీ చేస్తే ఓడిపోతాననే భయంతో వేరే నియోజకవర్గానికి పారిపోయాడన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, జిల్లా నాయకురాలు సోమరౌతు అనురాధ, గ్రేస్ ఫౌండేషన్ అధ్యక్షుడు షాలేంరాజు, టీడీపీ, జనసేన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తీరంలో మెరుగైన వైద్య సేవలు

● అనగాని చొరవతో సీహెచ్‌సీల అభివృద్ధి

● రూ.8 కోట్లతో నూతన భవనాల ఏర్పాటు

రేపల్లె, మే 7 : చేపలవేట, చేపల వ్యాపారాలపై జీవనం సాగించే మత్స్యకార, దళిత, ఇతర సామాజిక వర్గాల ప్రజలు చిన్నపాటి రోగాలకైనా చెరుకుపల్లి, రేపల్లె, పొన్నూరు, గుంటూరు పట్టణాలకు తరలివెళ్ళాల్సిన దుస్థితి. తీర ప్రాంతంలో ఆరోగ్య సేవలను వృద్ధి చేయాలనే లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వ పాలనలో 2017 డిసెంబరు 18న రెండు కోట్ల పైబడినిధులతో ఉన్నత సౌకర్యాలతో నిర్మించిన సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని అప్పటి ఆరోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌లు ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీహెచ్‌సీగా విస్తృతపర్చడంలో అనుభవం గల వైద్య సిబ్బందితో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. తీరప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారు.



నిజాంపట్నంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అప్పటి వైద్య ఆరోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రూ.3.3కోట్లతో నూతన వైద్యశాల ఏర్పాటు

● నిజాంపట్నంలో 30పడకల ఆసుపత్రి

అన్ని హంగులతో 30 పడకల ఆసుపత్రి వైద్యసేవలందిస్తుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 40 సంవత్సరాల క్రితమే నగరంలో ఏర్పాటైంది. కాగా 2003 డిసెంబరులో 30 పడకల ఆసుపత్రిగా పదోన్నతి పొంది భవనాల నిర్మాణానికి నిధులు కూడా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేశారు. 2004 ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న పరిణామాల కారణంగా ఆసుపత్రి భవన నిర్మాణం నిలిచిపోయింది. దశాబ్దకాలం తర్వాత 2014లో టీ డీపీ అధికారం చేపట్టిన వెంటనే ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తీవ్రమైన కృషి చేసి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మరోసారి మంజూరు పొందారు. 3.3 కోట్ల రూపాయలతో అనువైన భవనాలు నిర్మించి 2017 డిసెంబరులో ఆసుపత్రిని ప్రజలకు అంకితం చేశారు. ఎమ్మెల్యే అనగాని చొరవతో అన్ని హంగులు రూపు దిద్దుకున్న ఆసుపత్రిలో 24/7 నిరంతర వైద్య సేవలు అందుబాటులోకి వచ్చిన ఘనత అనగానికే దక్కింది. నగరం మండలం పెదమట్లపూడి గ్రామంలో రూ.2 కోట్లతో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని నిర్మించారు. తద్వారా నగరం మండలంలోని మట్లపూడి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించారు. దీంతో నగరం, నిజాంపట్నం వాసులు వైద్యసేవలుకు పక్క గ్రామాలకు వెళ్ళకుండా అనగాని ఏర్పాటు చేసిన వైద్యశాలల్లో వైద్యసేవలు పొందుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అనగానికే అండగా ఉండి గెలుపుకు కృషి చేస్తామని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. తద్వారా రేపల్లె నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందంటున్నారు.



టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రం



నగరంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో అనగాని నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం



27వవార్డుకు చెందిన వైసీపీ నాయకులకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనగాని

రేపల్లె అభివృద్ధి బాధ్యత నాదే : ఎమ్మెల్యే అనగాని

రేపల్లె, మే 7 : తీరప్రాంతంలోని రేపల్లె నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాదేనని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలోని 27వవార్డుకు చెందిన వైసీపీకి చెందిన వెంకటేష్, నాగరాజు, ఆనంద్, వాసు, ఏసు, సుబాని, భాషా, సాయి, వెంకటేష్‌లను మంగళవారం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని వార్డుల్లో కష్టపడి పనిచేసి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వ కూటమినేనన్నారు. మీకు నేను అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె అభివృద్ధి అనగానితోనే సాధ్యం : డాక్టర్ కమల



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సోదరి డాక్టర్ అనగాని కమల

రేపల్లె, మే 7 : సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అనగానికి అండగా ఉండి అఖండ మెజార్టీతో గెలిపొందించాలని అనగాని సోదరి డాక్టర్ కమల అన్నారు. మండలంలోని కారుమూరులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రేపల్లె నియోజకవర్గాన్ని సుమారు రూ.2,500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడి రమాదేవి, అంక సుబ్బారావు, సమ్మెట బసవరావు, వరప్రసాద్, ఆర్.రాంబాబు, గోపాలకృష్ణ, మాన్యం శివమ్మ, నాగభద్రయ్య, గుండే మల్లికార్జున్‌రావు, శీలం చలమయ్య అనగాని కుటుంబ సభ్యులు రమ్య, భార్గవి, రిషి, నాగలక్ష్మి, ఉదయశ్రీ, హైమా, భూలక్ష్మి, పి.విజయశాంతి పాల్గొన్నారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న విజయబాబు తదితరులు

వేమూరు, మే 7 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తూ టీడీపీ బాపట్ల పార్లమెంటరీ స్థాయి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కిరణ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం విజయబాబు విలేకర్లతో మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా ప్రతి రైతు ఆందోళన చెందుతున్నాడని తక్షణమే దాన్ని రద్దు చేయించాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

● కొల్లూరు, మే 7: వైసీపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేయాలని కోరుతూ టీడీపీ నాయకులు వినతిపత్రం అందించారు. మంగళవారం టీడీపీ మండల అధ్యక్షుడు షైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జి.వెంకటేష్, ఎం.విజయ్, యడ్ల శ్రీను, వెలివెల శ్రీరాములు, సూర్యదేవర సుధాకరరావు (పసి), కంభం రమేష్ పాల్గొన్నారు.

● కర్లపాలెం, మే 7 : ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని కర్లపాలెం తెలుగుదేశంపార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య, సీనియర్ న్యాయవాది బెజ్జం వెంకటేశ్వర్లు, పి.చంద్రశేఖర్‌రెడ్డి, పందరబోయన గాంధీ, అంగిరేకుల ఏడుకొండలు, పేరలి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

సుహృద్భావ వాతావరణంలో ఎన్నికలు జరగాలి

వేమూరు, మే 7 : వేమూరు నియోజకవర్గంలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను సుహృద్భావ వాతావరణంలో జరిగేందుకు అన్ని వర్గాల వారు సహకరించాలని ఎన్నికల అధికారి వసంతరాయుడు కోరారు. మంగళవారం ఆయన వేమూరు తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలోని 89 గ్రామాల్లో 1,97,458 ఓటర్లు ఉన్నారన్నారు. నియోజకవర్గాన్ని 24 సెక్టార్లుగా విభజించి ఒక్కొక్క సెక్టార్‌కు ఒక మేజిస్ట్రేట్‌కు నియమించారు. 42గ్రామాల పరిధిలో 47 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ను గుర్తించామన్నారు. వెబ్ కాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో వేమూరు తహసీల్దార్ పాల్గొన్నారు.

1062 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలింగ్

వేమూరు, మే 7 : మూడు రోజుల నుంచి నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 1062 మంది ఉద్యో గులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 1141మంది లో 1062 మంది ఓట్లు వేశారు. మంగళవారం ఎసెన్షియల్ సర్వీసెస్ ఉద్యోగులకు తహసీల్దార్ కార్యాలయం వద్ద పోలింగ్ కేంద్రా న్ని ఏర్పాటు చేశారు. పోలీసు, వైద్య, ఆరోగ్య తదితర శాఖలకు చెందిన వివిధ స్థాయిల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చేనేత పరిశ్రమ రక్షణకు కృషి చేస్తాం : ఆనందబాబు

భట్టిప్రోలు, మే 7 : చేనేత పరిశ్రమ రక్షణకు, చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తామని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక కొత్తపేట పద్మశాలీ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన పద్మశాలీ సంఘీయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేనేత సంక్షేమానికి ప్రణాళిక రూపొందించారన్నారు. సంవత్సరానికి రూ.24 వేలు ఆర్థికసాయంతో పాటుగా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామన్నారు. చేనేత మగ్గాలపై విధించిన జీఎస్టీని రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేనేతలకు అండగా ఉంటామని ఆనందబాబు హామీనిచ్చారు. గ్రామంలో ఉన్న అపరకర్మశాల నిర్మాణంతోపాటుగా సొసైటీ స్థలాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆనందబాబు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్, చేనేత నాయకులు భట్టి మల్లికార్జునరావు, మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్, రాంబాబు, తాడిపర్తి మల్లికార్జునరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, వి.వీరయ్య, ఆనంద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిరుజల్లులు.. ఈదురు గాలులతో రైతుల్లో కలవరం

● విరిగిపడిన చెట్లు.. తెగిన విద్యుత్ తీగలు

కొల్లూరు, మే 7: వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో మొక్కజొన్న రైతులు కలవరపడ్డారు. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా చిరుజల్లులు, ఈదురుగాలులు మొదలు కావడంతో కొల్లూరు మండలంలో రబీలో వేసిన మొక్కజొన్న నూర్పిడి చేసి పంట పొలాల్లోనే ఆరబోసి ఉంది. రైతులు వాటిని కాపాడుకునేందుకు కూలీలతో పొలాలకు పరుగులు తీసి మొక్కజొన్న గింజలను పోగు చేసి ప్లాస్టిక్ పట్టాలతో భద్రపరుచుకున్నారు. గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో పట్టాలు కప్పేందుకు కూడా కూలీలు తీవ్రంగా శ్రమపడాల్సి వచ్చింది.

● వేమూరు, మే 7: మండలపరిధి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం నాలు గు గంటల సమయంలో విస్తృతంగా ఈదురు గాలులు వీచాయి. గాలులకు పలుచోట్ల చెట్లు పడిపోయి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చేలలో ఆరబోసిన మొక్కజొన్న రాశులను తడవకుండా చూసేందుకు వాటిపై పట్టాలు కప్పి చర్యలు తీసుకున్నారు.




జంపని వద్ద మొక్కజొన్న రాసులపై పట్టాలు కప్పుతున్న రైతులు



- మీ పెమ్మసాని

సదా.. మీ సేవలో



గుంటూరు లోక్‌సభ నియోజకవర్గంలో ఆయన తొలిఅడుగు అదిరిపోయింది. అధికార వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. ముగ్గురు అభ్యర్థులను మార్చింది. రాజకీయాలకు కొత్త అయినా ఏమాత్రం తడుముకోకుండా ధీటుగా వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ ప్రజల మన్ననలు పొందారు. ఆయనే డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్. ఆయన ప్రచార సరళి, ఆయన సభలకు వస్తున్న జనస్పందన చూస్తే గెలుపుకాదు, ఎంత భారీ మెజార్టీ అనేదే ఇప్పుడు అంతా చర్చించుకొంటున్నారు. ఏళ్ల తరబడి అమెరికాలో ఉన్నా ఆ భాషని ఎక్కడా ఉపయోగించకుండా అచ్చ తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఆయన మంగళవారం ఆంధ్రజ్యోతికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

- ప్రజా సేవకోసమే మాతృభూమికి వచ్చాను..
- నా డబ్బును కాదు.. నా క్యారెక్టర్ చూసి భయపడుతున్నారు..
- ఐదేళ్లుగా ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారు
- జగన్ అంటేనే భయపడిపోతున్నారు
- ఇంత ప్రజా వ్యతిరేకత మూటగట్టుకొన్న ప్రభుత్వాన్ని చూడలేదు
- భారీ మెజార్టీలతో టీడీపీ అభ్యర్థుల గెలుపు ఖాయం
- ఉద్యోగులు 90 శాతం మాకే ఓట్లు వేస్తున్నారు
- ఆంధ్రజ్యోతితో టీడీపీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, మే 7 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్... తెలుగుదేశం పార్టీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి. ప్రస్తుతం ఈ పేరు జిల్లాలోనే కాదు, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా మార్మోగుతోంది. జాతీయ మీడియా సైతం ఆయన ఇంటర్వ్యూల కోసం వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇక్కడికి వస్తోంది. అంతలా ఆయన క్రేజ్ సంపాదించుకొన్నారు. కిందిస్థాయి నుంచి కష్టపడి మెట్టుమెట్టు ఎక్కుతూ ఆయన ఎదిగారు. అమెరికాలో రూ.వేల కోట్ల సంపాదన, విలాసవంతమైన జీవితం. ఇవన్నీ వదులుకొని ప్రజాసేవ కోసం మాతృభూమికి తరలివచ్చారు. ఆయన మనోభావాలు ఆయన మాటల్లోనే..

ప్రశ్న: ప్రజా స్పందన మీకు ఎలా ఉంది?

జవాబు: ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో అభివృద్ధి లేదు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇలానే ఉంటే రాష్ట్రాన్ని సీఎం జగన్ అమ్మేస్తాడన్న భయం ప్రజల్లో ఏర్పడింది. దాంతో గత ఎన్నికల్లో ఆయనకు అండగా నిలిచిన వివిధ వర్గాలు ఇప్పుడు మాకు నీరాజనాలు పడుతున్నాయి.

ప్రశ్న: ప్రజలు ఎక్కువగా ప్రస్తావిస్తున్న సమస్యలు ఏమిటి?

జవాబు: ఎక్కడికెళ్లినా ప్రజలు నాలుగే సమస్యలపై అడుగుతున్నారు. తాగునీరు లేక గ్రామాల్లో అల్లాడుతున్నారు. రోడ్లు వేయడం అనేది వైసీపీ ప్రభుత్వం మరిచిపోయింది. కేవలం 20, 30 చదరపు గజాల ఇళ్లల్లో ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారు వారంతా తమకు సొంత ఇల్లు ఉండాలని కోరుకొంటున్నారు. డ్రైనేజీ సమస్య నియోజకవర్గం అంతటా తాండవిస్తోంది. చివరగా మా పిల్లలకు ఉద్యోగాలు ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ప్రశ్న: మీ వద్ద ఉన్న పరిష్కార మార్గాలేమిటి?

జవాబు: తాగునీటి సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పథకాన్ని అందిపుచ్చుకోవాలి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ పరంగా మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయాలి. దానిని మా అధినేత మేనిఫెస్టోలో పెట్టారు. దాంతో ఇంటింటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇచ్చి తీరుతాం. రోడ్లు అనేవి అత్యవసరంగా చేపట్టాల్సిన పనుల్లో ఒకటి. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చి ఎక్కడైతే రోడ్లు దెబ్బతిని ఉన్నాయో వాటిని దశలవారీగా నిర్మిస్తాం. మూడో దశలో డ్రైనేజీ వ్యవస్థపై దృష్టిపెడతాం. ఇళ్లు లేని వారికి కచ్చితంగా పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు ఎన్ఆర్ఐల సహకారం తీసుకొంటాం. ఉద్యోగాల కల్పన కోసం పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడానికి కృషిచేస్తాను. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రాబోయే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల కల్పనకు గట్టిగా ప్రయత్నిస్తా.

ప్రశ్న: రాజకీయాల్లో తొలి అడుగు ఎలా ఉంది?

జవాబు: నా తొలి అడుగు దద్దరిల్లిపోతోంది. గతంలో మా పార్టీకి ప్రతికూల పరిస్థితులున్న ఫిరంగిపురం లాంటి మండలాల్లోనూ విపరీతమైన జనాదరణ లభిస్తోంది. ప్రచారానికి వెళితే అందరూ రోడ్ల పైకి వచ్చి ఆశీర్వదిస్తున్నారు. గుంటూరు తూర్పులో ముస్లిం మైనార్టీలకు ఒక భరోసా ఇవ్వగలిగాం. దీంతో ఈ దఫా అక్కడ 20 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నాం. ఈ విధంగా ఏ నియోజకవర్గం చూసినా వార్ వన్‌సైడ్ లానే ఉంది.

ప్రశ్న: మీ సొంతంగా చేయబోయే కార్యక్రమాలు వివరించండి?

జవాబు: విద్య విషయానికి వస్తే ఇప్పటికే నా సొంత డబ్బుతో తెనాలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాల నెలకొల్పడం జరిగింది. అతి త్వరలో నియోజకవర్గంలోని మిగతా ఆరు అసెంబ్లీ హెడ్‌క్వార్టర్స్‌లలో పాఠశాలలు స్థాపిస్తాం. ఆరు నెలల్లోనే స్థలాలు సేకరించి ఏడాది వ్యవధిలో పాఠశాలల నిర్మాణం పూర్తి చేస్తాం. వాటిల్లో 25 శాతం మందికి పూర్తి ఉచితంగా విద్య, 50 శాతం మందికి నామమాత్రం ఫీజులు, మిగతా 25 శాతం మందికి ఫీజులు కాస్త ఎక్కువ మొత్తంలోనే నిర్ణయిస్తాం. వీటిని రోల్ మోడల్‌గా అభివృద్ధి చేస్తాం.

ప్రశ్న: జనసేన పొత్తు ఏ విధంగా ఉపయోగపడుతుంది?

జవాబు: జనసేన పార్టీతో పొత్తు మాకు ఎంతగానో ఉపయోగపడుతోంది. ఇప్పటికే 80శాతం ఓటు బదిలీ జరిగింది. నేను ఏదో అమెరికా నుంచి వచ్చాను. మళ్లీ వెళ్లిపోతాను... అని కొంతమంది వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులు, నేను ప్రజలకు తెలిసిన వాళ్లం. ఎప్పుడెప్పుడు పోలింగ్ తేదీ వస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇంత వ్యతిరేకత మూటగట్టుకొన్న ప్రభుత్వాన్ని గతంలో నేను ఎప్పుడూ చూడలేదు. ముఖ్యంగా ప్రజల్లో భయం వచ్చింది. పోస్టల్‌బ్యాలెట్‌లో 90 శాతం ఓట్లు మాకే పడుతున్నాయి.

ప్రశ్న: సీఎం జగన్ ఆరోపణలపై మీ స్పందన ఏమిటి?

జవాబు: జగన్‌కి తన పార్టీ ఓడిపోతుందని అర్థమైపోయింది. అందుకే ఆయన బేల మాటలు పలుకుతున్నాడు. తనని ఎవరో చంపేయబోతున్నారని అంటున్నారు. అధికారులను బదిలీ చేస్తున్నారు... ఈ ఎన్నికలు సక్రమంగా జరుగుతాయన్న నమ్మకం లేదని మాట్లాడుతున్నారు?

ప్రశ్న: మంగళగిరిలో మీ పార్టీ పరిస్థితి ఈ సారి ఏమిటి?

జవాబు: నారా లోకేశ్ మంగళగిరిలో 40వేల నుంచి 60వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారు. అక్కడ మాకు, వైసీపీకి మధ్యన 20 శాతం ఓట్ల వ్యత్యాసం ఉంది. ఓటింగ్ శాతం ఎంత ఎక్కువ జరిగితే అంత ఎక్కువ మెజార్టీ వస్తుంది.

ప్రశ్న: వైసీపీ నాయకులు మీపై చేస్తున్న ఆరోపణలపై మీ స్పందన చెప్పండి?

జవాబు: వైసీపీ వాళ్లు నన్ను రాజకీయంగా ఎదుర్కోవడం చేతకాక ఫేక్ ఆడియో, వీడియోలు విడుదల చేసి నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.

ప్రశ్న: రాజకీయాలకు కొత్త అయినా ప్రత్యర్థులను ఎలా కౌంటర్ చేస్తున్నారు?

జవాబు: జగన్ ఏదైనా మాట్లాడాలంటే స్క్రిప్టు కావాలి. నాకు అవసరం లేదు. సమస్యల మీద స్పందించే హృదయం, జ్ఞానం ఉంటే ఎవరికైనా స్క్రిప్టు అవసరం లేదు. పదునైన అస్త్రాలను సంధించ వచ్చు.

ప్రశ్న: ప్రచారంలో ఏ వర్గాలను ఎక్కువగా కలుసుకొంటున్నారు?

జవాబు: నేను ఎక్కడికి వెళ్లినా అట్టడుగు వర్గాలతోనే ఎక్కువగా మాట్లాడుతుంటాను. దాంతో వారి సమస్యలపై నాకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. ఆ తర్వాత వాటి పరిష్కారానికి ఆలోచన చేస్తున్నాను.

ప్రశ్న: ఇప్పటివరకు జరిగిన ప్రచార తీరుని వివరిస్తారా?

జవాబు: 300 గ్రామాల్లో ఇప్పటివరకు పర్యటించి బహిరంగ సభలు పెట్టాను. ఇంకా వెళ్లాల్సిన గ్రామాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు ఎవరూ తిరగనన్ని గ్రామాలకు వెళ్లాను. చాలా గ్రామాల్లో అయితే 25 ఏళ్లుగా ఎంపీ అభ్యర్థులను చూడలేదని ప్రజలు చెబుతున్నారు. నేను గెలిచిన తర్వాత ప్రతీ గ్రామాన్ని రాబోయే ఐదేళ్లలో ఒకటి రెండుసార్లు సందర్శించి అక్కడి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటాను. ఇళ్లని ఎంత తక్కువ ఖర్చుతో నిర్మించవచ్చు. వారికి ఎన్ఆర్ఐలను లింకు చేయడం వంటి చర్యలు చేపట్టి సొంత ఇల్లు కలని సాకారం చేస్తాను.

ప్రశ్న: సూపర్‌సిక్స్ హామీలలో ఎక్కువగా ప్రజలు దేనికి స్పందిస్తున్నారు?

జవాబు: పింఛన్ రూ.4 వేలకు పెంచి ఇస్తానని మా అధినేత ఇచ్చిన హామీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. ఇది అందరిపై ప్రభావం చూపుతున్నది. అలానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితం, ప్రతీ పిల్లవాడికి చదువుకు రూ.15 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. వీటికి ప్రజలు బాగా ఆకర్షితులయ్యారు.

ప్రశ్న: మీ గెలుపు కోసం కష్టపడుతున్న వారికి మీరు గెలిచాక ఏమి చేస్తారు?

జవాబు: టీడీపీ వాళ్లు ఎవ్వరూ స్వలాభం కోసం చూడరు. ఇది మా పార్టీకి ఉన్న ప్రత్యేకత. ప్రధానంగా వాళ్లు గౌరవాన్ని కోరుకొంటారు. వారి పిల్లలకు సరైన ఉద్యోగాలు రావాలని ఆశిస్తారు. మా గెలుపు కోసం కష్టపడిన వారికి అధికారంలోకి వచ్చాక ఏమి చేయాలనేది ఆలోచిస్తాం.

ప్రశ్న: ఇంత తక్కువ సమయంలో ప్రజల మద్దతు ఎలా పొందారు?

జవాబు: గత కొన్నేళ్ల నుంచి ప్రజలు ధైర్యంగా నిలబడే నాయకుడి కోసం ఎదురు చూస్తున్న సమయంలో నేను ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా వచ్చాను. దాంతో వారు నన్ను విపరీతంగా ఆదరిస్తున్నారు. సమస్యల ఊబిలో ఉన్న వాళ్లకు నేను ఒక ఆశాదీపంలా కనిపిస్తుండటం వలనే ఈ రెండు నెలల్లో నాకు ఇంత ప్రజాదరణ రావడానికి కారణంగా ఉంది.

ప్రశ్న: వైసీపీ వాళ్లు మిమ్మల్ని చూసి భయపడటానికి కారణం ఏమిటి?

జవాబు: డబ్బు అనేది నా వద్దనే కాదు ఎవరి వద్దనైనా ఉంటుంది. ఆ మాటకు వస్తే జగన్ వద్ద ఉన్న డబ్బు వేరే వ్యక్తి వద్ద లేదు. నా వద్ద ఉన్న డబ్బు చూసి కాదు.. ..నా క్యారెక్టర్ చూసి వాళ్లు కంగారు పడుతున్నారు.

అభివృద్ధిలో.. చెరగని ముద్ర



వేమూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డు



వేమూరులో చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిధుల ద్వారా నిర్మించిన సీసీ రోడ్డు



పెరవలి-పెరవలిపాలెం మధ్య డ్రైన్‌పై ఐదు కోట్లతో నిర్మించిన వంతెన

- అందరి మనిషిగా ఆనందబాబు
- రైతు పక్షపాతిగా యార్డు ఏర్పాటు
- ఎస్టీలకు సొంతింటి కల నెరవేర్చిన నక్కా
- రూ.120.80కోట్ల అభివృద్ధి పనులు

వేమూరు, మే 7: వేమూరు నియోజకవర్గంలో అందరి మనిషిగా నక్కా ఆనందబాబు నిలిచారు. అభివృద్ధి, సంక్షేమం అమలులో చెరగని ముద్ర వేసుకున్నారు. రైతు పక్షపాతిగానే కాకుండా అన్ని వర్గాల వారికి ఆయన హయాంలో ఎంతగానో సహకరించారు. 2014లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆనందబాబు సాంఘిక, సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ కాలంలో వేమూరు మండలంలోని 17 గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో ఎంతగానో అభిమానాన్ని చూరగొన్నాయి. రూ.120.80 కోట్ల నిధులతో ప్రతి గ్రామంలో ప్రజావసరాలను, రైతుల సంక్షేమాన్ని గుర్తించి అభివృద్ధి పనులను చేపట్టారు. రూ.70.53 కోట్ల వివిధ శాఖల నిధులతో, రూ.50.27కోట్ల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో పలు నిర్మాణాలు చేపట్టారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డుకు అనుబంధంగా ఉన్న మార్కెట్ యార్డును వేమూరు నియోజకవర్గ రైతుల సంక్షేమం కోసంగా విభజించి ప్రత్యేక యార్డును ఏర్పాటు చేశారు. యార్డులో రోడ్ల నిర్మాణం, గోదాముల నిర్మాణాలకు రూ.8కోట్లు ఖర్చు చేశారు. గ్రామాల్లో ప్రధానంగా దళితవాడల్లో సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణాలకు సబ్‌ప్లాన్ నిధులు రూ.50.27కోట్లు వెచ్చించారు. గ్రామాల్లో సైడ్ కాల్వలు, కల్వర్టుల ఏర్పాటుతో పాటుకు రూ.11కోట్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు రూ.3కోట్లు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు, రైతులు పండించిన ధాన్యం రవాణా చేసుకునేందుకు డొంక మార్గాల నిర్మాణాలకు రూ.5కోట్లు, పలు గ్రామాల్లో మంచినీటి సౌకర్యాల నిమిత్తం రూ.3కోట్లు, ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు రూ.5కోట్లు, శ్మశానాల మరమ్మతులకు రూ.3లక్షలు, మసీదుల అభివృద్ధి పనులకు రూ.3లక్షలు వెచ్చించారు. పెరవలిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు రూ.3కోట్లు, పెరవలి-పెరవలిపాలెం గ్రామాల మధ్య డ్రైన్‌పై వంతు నిర్మాణానికి రూ.5కోట్లు నిధులు వెచ్చించారు. చింతలచెరువు నుంచి వెల్లబాబు, కుచ్చెళ్ళపాడు, చదలవాడ, వరహాపురం, కాకర్లమూడి గ్రామాలను కలుపుతూ మండల కేంద్రమైన వేమూరుకు చేరేందుకు రూ.15కోట్ల నిధులతో 11 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో కొల్లిపర, వేమూరు, కొల్లూరు, మండలాల పరిధిలోని రైతాంగం పండించిన పంటలను రవాణా చేసుకునేందుకు ఈ రోడ్డు మార్గం ఎంతగానో దోహదపడుతోంది. బలిజేపల్లి, చావలి గ్రామాల్లో 65యానాది కుటుంబాలకు పక్కా గృహాలను నిర్మింపజేసి, అంతర్గత రోడ్లను ఏర్పాటు చేశారు. ఇందుకు రూ.10కోట్ల దాకా ఖర్చు చేశారు. 2019 ఎన్నికల ముందు మరో రూ.200కోట్ల ఖర్చుతో మరికొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల కోడ్ వల్ల ఆయా నిర్మాణాలు అర్థంతరంగా నిలిచిపోయాయి. వాటిని వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో ఆ నిధులు మురిగిపోయాయి. మండల కేంద్రానికి మారుమూలగా ఉన్న అబ్బనగూడవల్లి, పెనుమర్రు, కోడిపర్రు, బలిజేపల్లి గ్రామాలతో పాటు చదలవాడ, కాకర్లమూడి, కుచ్చెళ్ళపాడు, వెల్లబాడు, వరహాపురం గ్రామాల్లో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు బడుగు, బలహీన వర్గాలకి కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర చికిత్సల కోసం రూ.7కోట్ల వరకు సహాయం అందించారు. పోతుమర్రు, అగ్రహార గ్రామానికి రవాణా సౌకర్యంతో పాటు అక్కడి ప్రజల అవసరాలు గుర్తించి అనేక అభివృద్ధి పనులను చేపట్టారు.

సొంతింటి కల నెరవేర్చారు

తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన నక్కా ఆనందబాబు తమ సొంతింటి కలను నెరవేర్చారని బలిజేపల్లి ఎస్టీ కాలనీకి చెందిన చలంచర్ల సునీత ఆనందాన్ని వ్యక్తపరిచింది. గ్రామంలో 50కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి అన్ని వనరులు ఏర్పాటు చేశారు. సంక్షేమ పథకాలు పూర్తిగా అందించారు. అలాంటి నాయకుడు జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను.

మేము సైతం..

- నరేంద్రవర్మకు పెద్దఎత్తున మద్దతు
- దూసుకుపోతున్న సైకిల్ స్పీడ్
- రెట్టింపు అయిన ఉత్సాహం



నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారంలో హారతులిస్తున్న తెలుగుమహిళ



వేగేశన నరేంద్రవర్మకు నీరాజనాలు పలుకుతున్న ప్రజానీకం

బాపట్ల, మే7: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మకు బాపట్ల నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలియజేస్తున్నారు. వైసీపీ శిబిరాన్ని ఖాళీచేసి టీడీపీలో ముఖ్యనాయకులు, వారి అనుచరులు చేరుతున్నారు. నరేంద్రవర్మ నాయకత్వం పట్ల నమ్మకంతో వేలాదిగా తరలివస్తున్న ప్రజానీకాన్ని చూసి పార్టీశ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. పడమరబాపట్ల పంచాయతీలో ఒకప్పుడు తెలుగుదేశానికి ఒక ఓటు మాత్రమే వేసిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి గ్రామం నుంచి వైసీపీ నాయకులు ఆసోది నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ ఆసోది వెంకటేశ్వరమ్మ తదితరులు వారి అనుచరుల సహా తెలుగుదేశంపార్టీలో చేరటంతోపాటు రెడ్డి సామాజికవర్గానికి చెందిన ప్రముఖులంతా నరేంద్రవర్మను అనుసరిస్తున్నారు. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారు. రెండు దశాబ్దాల తర్వాత బాపట్లలో పెనుమార్పు వచ్చిందని ఈసారి విజయం తమదేనని తెలుగుతమ్ముళ్ళు నరేంద్రవర్మకు స్పష్టమైన హామీనిస్తున్నారు. రోజురోజుకు వైసీపీ ఆశలు సన్నగిల్లి పోతుండగా టీడీపీలో మాత్రం జోష్ పెరిగిపోతోంది. బాపట్ల పట్టణంతోపాటు ఈసారి మండలంలో కూడా తెలుగుదేశానికి పెద్దఎత్తున మెజార్టీ వస్తుందని పార్టీశ్రేణులు పేర్కొంటున్నారు. దీనికితోడు పరిశ్రమలు స్థాపించి నియోజకవర్గంలోని వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన నరేంద్రవర్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ మహిళలు సైతం మేమున్నామంటూ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారు. కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో కూడా ఒకప్పుడు వైసీపీకి మెజార్టీ వచ్చిన గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు నరేంద్రవర్మ పక్షాన చేరి ప్రచారంలో పాల్గొంటున్నారు. కర్లపాలెం మండలం పేరలి, పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామాలు వైసీపీకి పెట్టని కోటలుగా ఉండేవి. ఇప్పుడు అక్కడ ఉన్న నాయకులంతా నరేంద్రవర్మ గెలుపు కోసం పనిచేస్తున్నారు. ఈవిధంగా బాపట్ల నియోజకవర్గంలో నరేంద్రవర్మ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎన్నికల్లో విజయం అందించేందుకు ఓటర్లు ముందుకొచ్చి ఆయనకు అడుగడుగున హారతులు పడుతూ సత్కరించి సన్మానిస్తున్నారు.

టీడీపీతోనే ముస్లింలకు సంక్షేమం

- ఏపీ శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎస్ షరీఫ్



ముస్లింల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎస్ షరీఫ్

పిట్టలవానిపాలెం, మే 7: ఏపీలో ముస్లింల మనోభావాలను గౌరవిస్తూ వారి సంక్షేమాభివృద్ధికి అనేక పథకాలను అందజేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఏపీ శాసన మండలి మాజీ చైర్మన్ ఎం.ఎస్.షరీఫ్ అన్నారు. మండలంలోని చందోలు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం చందోలు గ్రామవాసి రైల్వేబోర్డు మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ మొసిన్ నియాజి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. చందోలు ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశంలో షరీఫ్ మాట్లాడుతూ ఎన్టీరామారావు హయాం నుంచి నేటి చంద్రబాబునాయుడు వరకు ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత టీడీపీకే సాధ్యమన్నారు. ముస్లింల పిల్లలకు ఉర్దూ భాషపై పట్టు సాధించేందుకు పాఠశాలల నిర్మాణాలు, షాదీఖానాలు నిర్మాణం, ముస్లిం నిరుపేదలకు రంజాన్ తోఫాతో పాటు అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అందజేసే సత్తా కలిగిన పార్టీ అని పేర్కొన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా వేగేశన నరేంద్రవర్మ, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్‌లను చందోలు గ్రామం నుంచి అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కుగ్రామం నుంచి పేదరిక కుటుంబంలో పుట్టిన తాను కష్టపడి ఐపీఎస్ చదివి అనేక ఉద్యోగాలలో రాణించానన్నారు. చంద్రబాబు నాయుడు తనపై ఉన్న నమ్మకంతో బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా తనకు సీటు కేటాయించి అవకాశం కల్పించటం ఎంతో గొప్ప విషయమన్నారు. రానున్న రోజుల్లో బాపట్లపార్లమెంట్‌తో పాటు చందోలు గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. చందోలు గ్రామపెద్దలు, ముస్లిం సోదరులు, మండల, గ్రామ టీడీపీ నాయకులు ఎం.ఎస్.షరీఫ్, కృష్ణప్రసాద్‌లను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం పౌరహక్కుల సమితి అధ్యక్షులు ఫరూక్‌సుగ్గి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, బాపట్ల పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌ఖాసీం. చందోలు గ్రామ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ రజాక్, బాపట్ల పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ జునేద్, చందోలుగ్రామటీడీపీ యువనాయకులు సయ్యద్ నిజాం, టీడీపీ గ్రామపార్టీ అధ్యక్షులు మహ్మద్ రజాక్, పిట్టలవానిపాలెం మండల జనసేన అధ్యక్షులు హుస్సేన్‌బేగ్, ఎస్‌కె.ధరియా, టీడీపీ నాయకులు మహ్మద్ మొహిద్దీన్‌బేగ్, సలీంబేగ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టీడీపీకే సాధ్యం

- సినీ హీరో నారా రోహిత్



బలుసులపాలెంలో ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న నారా రోహిత్, వేదికపై అనగాని

చెరుకుపల్లి, మే 7: భావితరాల భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగాలంటే ఎన్డీఏ కూటమి బలపర్చిన టీడీపీ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సినీ హీరో నారా రోహిత్ అన్నారు. మంగళవారం బలుసులపాలెం, మెట్టగౌడవారిపాలెం, ఆరుంబాక ఎస్సీ కాలనీ, కామినేనివారిపాలెం గ్రామాల్లో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాగు, తాగునీరు అందించటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పట్టిసీమ ద్వారా సాగునీటిని అందించి రైతులను ఆదుకున్నారన్నారు. రాష్ట్రంలోని యువత పక్క రాష్ట్రాలకు వలస వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబును గెలిపించుకుంటే ఉద్యోగ కల్పన పెరుగుతుందని ప్రజలకు వివరించారు.

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామసీమలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుకే సాధ్యమని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కష్టాలను తెలుసుకునే నాయకులను ఓటు ద్వారా ఎన్నుకోవాలని ఆయన అన్నారు. మారుమూల గ్రామాలకు కూడా రహదారులను ఏర్పాటు చెయ్యటంలో చంద్రబాబు చొరవ చూపారని అన్నారు. వైసీపీ పాలనలో సాగునీటి కాలువలను మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలే లేవన్నారు. గ్రామాలలో వాటర్ ట్యాంక్‌లు ఉన్నా పాలకులు సక్రమంగా సాగునీటిని అందించటంలో అలసత్వం చూపిస్తున్నారని అన్నారు. సైకో పాలనలో దళితులపై దౌర్జన్యాలు పెరిగిపోయాయని తెలిపారు. ప్రతి రైతుకు గిట్టుబాటు కావాలన్నా అమ్మిన ధాన్యానికి వెంటనే నగదు రావాలన్నా చంద్రబాబుకే సాధ్యమన్నారు. చంద్రబాబును గెలిపించుకుంటే నెలకు రూ.4వేలు పెన్షన్‌ను ఇంటివద్దకే తెచ్చి అందించటం జరుగుతుందని మహిళలకు తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఫించను పథకం వర్తిస్తుందన్నారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను సంవత్సరానికి ఇవ్వటం జరుగుతుందన్నారు. రాష్ట్రం మొత్తం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణాన్ని చంద్రన్న రాగానే కల్పిస్తాడని పేర్కొన్నారు. సినీ హాస్యనటుడు రఘు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ మొఖమాటం రాధాకృష్ణమూర్తి, టీడీపీ నాయకులు పూషడపు కుమారస్వామి, నాగుల నరేంద్ర, వేము సోమయ్య, ఈపూరి దుర్గాప్రసాద్, యర్రంశెట్టి శ్రీనివాసరావు, తునకాల రవి, పేరం శంకర్, వేము మోహన్‌బాబు, శొంఠి కోటయ్య, నాగుల నరేంద్ర, దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, ఊచా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి పాలనలో గంగపుత్రుల బతుకులు గంగపాలు

- ఉప్పు రైతుల పరిస్థితి దారుణం
- మత్స్యకార గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి ప్రచారం

చినగంజాం, మే 7 : మత్స్యకారులు, పల్లెకారులకు మాయ మాటలు చెప్పి ఓట్లను దండుకొని వారి అభివృద్ధిని జగన్ గాలికొదిలేశారని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. మండలంలోని కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రానగర్, పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం, తూర్పు పల్లెపాలెం, పడమట పల్లెపాలెం, బాపయ్యనగర్, మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోటుపల్లి, జీడిచెట్టపాలెం, కృష్ణానగర్, ఎస్టీ కాలనీ, సీతారామపురం, రుద్రమాంబపురం, నిరీక్షగిరి, అడవీధిపాలెం, కడవకుదురు గ్రామాల్లో ఆయన మంగళవారం విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా ఆయన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ టీడీపీ హయాంలో మత్స్యకారులకు రాయితీపై డీజిల్, మరబోట్లు, వలలు ఇచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించామన్నారు. చినగంజాం ప్రాంతం నుంచి దేశంలో చాలా ప్రదేశాలకు ఉప్పు ఎగుమతి అవుతుందని, గత ప్రభుత్వం ఉప్పు రైతులకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉప్పు రైతులకు మద్దతు ధర కల్పించకుండా వారి బతుకు ఉప్పునీటి పాలు చేశారన్నారు. చినగంజాం ప్రాంతంలోని ఉప్పు కొటారులను ఏలూరి పరిశీలించి ఉప్పు రైతుల సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉప్పు రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆనాటి టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులకు 50 సంవత్సరాలకే పెన్షన్


పర్చూరులో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

అందించిందని, వైసీపీ ఆవేమీ చేయకుండా వారి బతుకులు గంగపాలు చేసిందన్నారు. ఒక్క ఆవకాశం అని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి మోసం తీరు అందరికీ అర్థమైందన్నారు. మత్స్యకారులకు మరలా 50 సంవత్సరాలకే పెన్షన్ అందిస్తామని, రాయితీ రుణాలు, డీజిల్ ధరలు తగ్గించి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగు, సాగు నీటి సదుపాయాలు కల్పిస్తామన్నారు. కూటమి అభ్యర్థిగా తనను, ఎంపీగా కృష్ణప్రసాద్‌ని గెలిపించాలని అభ్యర్థించారు.మత్స్యకార గ్రామాల్లో ఎమ్మెల్యే ఏలూరికి అడుగడుగునా ఘనస్వాగత్వం పలికారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీస్తూ ఆశీర్వదించారు. రామచంద్రానగర్‌లోని పోలేరమ్మ, కృష్ణనగర్‌లో అంజనేయస్వామి విగ్రహం వద్ద, మోటుపల్లిలోని రామాలయంలో, కడవకుదురులోని అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మండల పార్టీ కార్యాలయం లో ఆయన నాయకులతో సమావేశమయ్యారు. సోపిరాల గ్రామానికి చెందిన చీరాల ఏఎంసీ


ఉప్పు లాగుతున్న టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి

మాజీ డైరెక్టర్ పల్లపోలు లక్ష్మీనారాయణ, చినగంజాం అంబేడ్కర్‌నగర్‌కు చెందిన మేడికొండ రాజమోహన్, ఇస్లాంపేటకు చెందిన షేక్ మస్తాన్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఏలూరి కండవాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. మండల పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిసారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో మసకబారిన పల్లెలు

చినగంజాంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తాం

పర్చూరు, మే 7 : వైసీపీ పాలనలో అభివృద్ధి లేక పల్లెలన్నీ మసకబారాయని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చేది టీడీపీ కూటమి ప్రభుత్వమన్నారు. చంద్రబాబు సీఎం కాగానే పల్లెలకు మహర్దశ వస్తుందన్నారు. మంగళవారం చిన్నగంజాం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పల్లెలో కనీస వసతులు కూడా కల్పించలేని దుస్థితి జగన్‌రెడ్డిదన్నారు. గ్రామాలకు కనీసం రోడ్లు, తాగునీటిని కూడా ఇవ్వలేకపోయిందన్నారు. చినగంజాం మండలంలో ఐదువేల నుంచి పదివేల ఉద్యోగాలు వచ్చే పరరిశ్రమలను తీసుకువస్తామని ఏలూరి హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలు రాష్ట్రానికీ, ప్రజలకు, యువతకు కీలకమని భావించి విజ్ఞతతో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఏలూరికి నీరాజనం

ఇంకొల్లు : కూటమి ఎమ్మెల్యేగా ఏలూరి సాంబశివరావు, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. నాలుగు రోజులుగా మండుటెండను లెక్క చేయకుండా ఏలూరి పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తుండగా.. ప్రజలు, మహిళలు ప్రచారంలో పాల్గొని నీరాజనాలు పలుకుతున్నారు.


నాగండ్లలో ఏలూరితో కలిసి ప్రచారంలో పాల్గొన్న యువత

అర్హులందరికీ పక్కా ఇల్లు కట్టిస్తాం

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

బల్లికురవ. మే 7 : టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలకు 2 సెంట్ల నివేశన స్థలాన్ని మంజూరు చేసి, పక్కా ఇంటిని నిర్మించి ఇస్తామని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం బల్లికురవలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఎమ్మెల్యే రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు ఇంటి స్థలాలు లేవన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందిస్తూ వచ్చేది టీడీపీ కూటమి అని, అందరి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులందరికీ కచ్చితంగా ఇంటి స్థలాలిచ్చి, నిర్మించి ఇస్తామని తెలిపారు. గ్రామాల్లో వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గతంలో సీసీ రోడ్లు వేయించిన విషయాన్ని గొట్టిపాటి గుర్తు చేశారు. అనంతరం సూరేపల్లి, వైదన గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల ప్రజలతో అయన సమావేశమయ్యారు. జగన్‌రెడ్డి నిరుపేదలను తీవ్రంగా మోసం చేశారన్నారు. సెంట్ స్థలం ఇచ్చి, ఇంటిని నిర్మించి ఇస్తానని మాటిచ్చి మడం తిప్పారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు. అధికారుల ఒత్తిడితో కొందరు అప్పులు చేసి ఇల్లు కట్టుకుంటే వాటిని తామే కట్టామని వైసీపీ పాలకులు చెప్పుకుంటున్నారని అన్నారు. వడ్డీలు కట్టలేక ఇంటి లబ్ధిదారులు లబోదిబోమంటున్నారన్నారు. ఒక్క చాన్స్‌తో ప్రజలను మోసగించిన, రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలని గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. అందరి బాగు కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను (గొట్టిపాటి రవికుమార్), ఎంపీగా కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వర్ధిల్లేలా ప్రజలు ఆశీర్వదించాలని రవికుమార్ కోరారు. అనంతరం టీడీపీ మేనిఫెస్టోలో పొందుపరచ్చిన పథకాలను ప్రజలకు విరించారు. అన్నివర్గాల పేదలూ ఆర్థికంగా మెరుగుపడేందుకు సూపర్‌సిక్స్ పథకాలు ఉపయోగపడతాయని తెలిపారు. టీడీపీ రాగానే మొదటి నెల నుంచే రూ.4వేల పింఛన్ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు గొట్టిపాటి లక్ష్మయ్య, పావులూరి ఏడుకొండలు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, సర్పంచ్ పందిరి అంజిబాబు, గొట్టిపాటి ఏడుకొండలు, కొండేటి ఇజ్రాయల్, అట్లూరి నాగేశ్వరరావు, పోగుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయకపోగా, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో జగన్‌రెడ్డి విఫలమయ్యారని ఎమ్మెల్యే గొట్టిపాటి అన్నారు. ఏల్చూరులో టీడీపీ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయన ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కావాలంటే టీడీపీ కూటమికి మద్దతు పలకాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యతనిస్తామన్నారు.


ఎస్టీ కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

యువతను నిర్లక్ష్యం చేసిన వైసీపీ

అద్దంకి, మే 7 : జగన్‌రెడ్డి పాలనలో యువతను నిర్లక్ష్యం చేయడంతో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని యువనేత గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా తనయుడు హర్షవర్ధన్ అద్దంకి పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం రాత్రి ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా, ఉన్న పరిశ్రమలను కూడా తరిమి వేయడంతో రాష్ట్రంలోని యువత ఉద్యోగాల కోసం పక్క రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన కల్పిస్తామన్నారు. అద్దంకి పట్టణంలో అభివృద్ధి పనులు టీడీపీ హయాంలో చేపట్టినవేనని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు చేపట్టక పోగా, టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.85 కోట్లతో ప్రారంభించిన మంచినీటి పథకాన్ని పూర్తిచేయలేని చేతగాని పాలన వైసీపీదన్నారు. గుండ్లకమ్మ నదిలో ఇసుకను దోపిడీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు మన్నెం ఏడుకొండలు, కుందారపు రామారావు, ఎ ద్రాకుల పార్వతి, రామాంజనేయులు, నందిరెడ్డి రమేష్, కొండమ్మ, అద్దంకి నరేష్, పరిమి ఏబు పాల్గొన్నారు.


16వ వార్డులో ప్రచారం చేస్తున్న హర్షవర్ధన్

కూటమితోనే అభివృద్ధి.. సంక్షేమం

పంగులూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఝాన్సీ మంగళవారం పంగులూరులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్ పథాలను ఆమె వివరించారు. కార్యక్రమంలో బాచిన చెంచుప్రసాద్, టీడీపీ మండలాధ్యక్షుడు రావూరి రమేష్, మాజీ సర్పంచ్ బాచిన నీరజ శ్రీనివాస్, మేడ సుబ్బారావు, సుబ్బారావు, చిలుకూరి కోటయ్య, చౌదరిబాబు, రావూరి రంగారావు, నాగార్జున, చిలుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పంగులూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఝాన్సీ


మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి విజయమ్మ

రోగులను గుర్తించడంలో అలసత్వం వద్దు

జిల్లా వైద్యాధికారి విజయమ్మ

ఈపూరుపాలెం(చీరాలటౌన్), మే 7 : ఎండలు ప్రభావం తీవ్రంగా ఉందని, ప్రజలు తీసుకోవలిసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది వివరించాలని జిల్లా వైద్యాధికారి ఎస్.విజయమ్మ పేర్కొన్నారు. ఆశా డే సందర్భంగా మంగళవారం ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారి మాట్లాడుతూ ఈ-ఆశా యాప్‌లో ఆన్‌లైన్ క్రమపద్ధతిని పాటించాలన్నారు. గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో ఉంచాలన్నారు. వడదెబ్బ తగలకుండా ప్రజలకు జాగ్రత్తలు సూచించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు ఏఎన్ఎంలు, ఆశాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. రోగాలను గుర్తించి విధిగా మందులు పంపిణీ చేయాలని వివరించారు. కార్యక్రమంలో డా.సీహెచ్. శ్రీదేవి, డా.సాయివైష్ణవి, డా.జ్యోతిర్మయి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాల్లో పరిశీలన

మార్టూరు, మే 7 : మార్టూరు, యద్దనపూడి మండలాల్లో సమస్యాత్మక గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ పరిశీలించారు. కేంద్రాలలో పరిస్థితిపై మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలను జారీ చేశారు. ఆయన నాగరాజుపల్లి, డేగరమూడి, కోనంకి, మార్టూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని కేంద్రాలను పరిశీలించారు. యద్దనపూడి మండలంలో యద్దనపూడి, సూరవరపు పల్లె, అనంతవరం, యనమదల గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట యద్దనపూడి ఎస్ఐ జీవీఎస్ చౌదరి పాల్గొన్నారు.


కేంద్రాలను తనిఖీ చేస్తున్న అడిషనల్ ఎస్పీ

ల్యాండ్ టైటిల్‌ను రద్దు చేయాలని వినతి

యద్దనపూడి (మార్టూరు) : ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేయాలని మంగళవారం యద్దనపూడి మండల టీడీపీ నాయకులు తహసీల్దార్ వైవీ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. రైతులకు, భూ యజమానులకు నష్టం చేసే ఈ యాక్టును అమలు చేయవద్దని నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేచేశారు. కార్యక్రమంలో నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి, గుదే తారక రామారావు, రావిపాటి సీతయ్య కనపర్తి సీతయ్య బోయపాటి సాంబయ్య పాల్గొన్నారు.

అద్దంకిలో వర్షం

అద్దంకి, మే 7 : అద్దంకి ప్రాంతంలో మంగళవారం రాత్రి వర్షం జల్లులు పడ్డాయి. సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండగా రాత్రి 8-30 గంటల సమయంలో కొద్ది పాటి వర్షపు జల్లులు పడ్డాయి. గత కొద్దిరోజులుగా ఎండలు ఎక్కువగా కాయడంతో ప్రజలు తీవ్ర ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. మంగళవారం సాయంత్రం ఒక్క సారిగా వాతావరణం చల్లగా మారి, చిరుజల్లులు కురవడంతో సేదతీరారు. అయితే బుధవారం నుంచి ఎండవేడిమి పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

అవకాశం ఇవ్వండి.. నిరూపించుకుంటాం

టీడీపీ కూటమి అభ్యర్థి కొండయ్య

కొత్తపేట(చీరాల), మే 7 : సంక్షేమం, అభివృద్ధిలో ముందుంటాం. అవకాశం ఇవ్వండి నిరూపించుకుంటామని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. కొత్తపేటలో మంగళవారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి కొండయ్య విస్తృతంగా పర్యటించారు. రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ సందర్భంగా పలుచోట్ల కొండయ్యకు జనాలు నీరాజనం పలికారు. హారతులు ఇచ్చి స్వాతగతం పలికారు. కొండయ్యతో పాటు ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి మ్యానిఫెస్టోతో సమాజంలోని ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌తో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండయ్యను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పలు ప్రాంతాల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి రాగానే ప్రాధాన్యతాక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు వీ మధుబాబు, తేలప్రోలు నాగేశ్వరరావు, సూరగాని లక్ష్మి, అడ్డగడ్డ రామయ్య, కారంపూడి పద్మిని, గూడూరు శివరామప్రసాద్, భాగ్యలక్ష్మి, శంభుప్రసాద్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కొండయ్యకు హారతిస్తున్న మహిళలు

బాధలు తెలుసు.. బాధ్యతగా పనిచేస్తాం

వేటపాలెం(చీరాల) : మీ బాధలు తెలుసు. బాధ్యతగా పనిచేస్తాం. ఈ నెల 13వ తేదీ జరిగే ఎన్నికల పోలింగ్ టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంఎం కొండయ్యను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ కోరారు. మంగళవారం వేటపాలెంలో స్థానిక నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా సందర్భాల్లో ఆయన మాట్లాడుతూ సృజనాత్మకతకు నేత పెట్టింది పేరన్నారు. వారి ఆలోచనలు కూడా సున్నితంగా ఉంటాయని, జాతికి నాగరికతను నేర్పింది నేతన్న అని కొనియాడారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే అందరి సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సూపర్‌సిక్స్, బీసీ డిక్లరేషన్‌తో కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాతాని ఉమామహేశ్వరరావు, సజ్జా వెంకటేశ్వరరావు, నాశిక వీరభద్రయ్య, డాక్టర్ సజ్జా హేమలత, కూరపాటి పూర్ణచంద్రరావు, యర్రా శివనాగమల్లేశ్వరి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మగ్గంపై నేత నేస్తున్న టీడీపీ కూటమి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్

జాలర్ల పొట్టగొట్టిన వైసీపీ

- గుండ్లకమ్మ గేట్లు పెట్టలేని అసమర్థ పాలన
- ఇసుక అక్రమ తవ్వకాల కోసమే ఆ నిర్లక్ష్యం
- గిరిజనులపైనా జగన్‌రెడ్డి చిన్నచూపు
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి




ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి.. హాజరైన గిరిజనులు

అద్దంకి, మే 7 : వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో నీరు లేకుండా చేసి 3వేల మంది జాలర్ల కుటుంబాలు వేట సాగించే వీలు లేకుండా చేసిందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజకవర్గంలోని గిరిజనులతో మంగళవారం స్థానిక నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కల్యాణ మండపంలో గొట్టిపాటి రవికుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్ 3 గేట్లూ మరమ్మతులకు గురై రెండేళ్లు దాటినా పట్టించుకోలేదన్నారు. వైసీపీ నేతల ఇసుక అక్రమ తవ్వకాల కోసం గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉండకుండా చేశారన్నారు. దీంతో జాలర్లకు వేట సాగించే వీలు లేకుండా పోయిందన్నారు. గిరిజనుల ఓట్లతో గెలిచిన వైసీపీ వారి సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లపై దాడులు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో గిరిజనులకు ఉచిత విద్యుత్ పథకం, కల్యాణ పథకం, ఎన్టీఆర్ విద్యోన్నతి, అంబేడ్కర్ విదేశీ విద్య, అటవీ హక్కుల చట్టం అమలు చేసిన విషయాన్ని గొట్టిపాటి గుర్తు చేశారు. మత్స్యశాఖ ద్వారా 90 శాతం సబ్సిడీతో జాలర్లకు సైకిళ్లు, వలలు, మోపెడ్‌లు, పడవులు, ఆటోలను అందించామన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో రోడ్లు, తాగునీరు, విద్యుత్ తదితర వసతులను కల్పించామన్నారు. వైసీపీ వచ్చాక ఎస్టీ సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలలో గిరిజనులందరూ సంఘటితంగా ఉండి టీడీపీ విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో పలువురు మహిళా గిరిజనులు టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లబ్ది ని వివరించారు. సమావేశంలో టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దారు నాయక్, జనరల్ సెక్రటరీ అద్దంకి అంకారావు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, బాలానాయక్, బొజ్జా విజయ్‌కుమార్ పాల్గొన్నారు.


ప్రజలకు సూచనలిస్తున్న ఎస్ఐ

ఎన్నికలకు సహకరించాలి : ఎస్ఐ

పంగులూరు, మే 7 : ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రజలంతా సహకరించాలని ఎస్ఐ తిరుపతిరావు కోరారు. ఎస్పీ జిందాల్ ఆదేశాల మేరకు సెంట్రల్ బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్, పోలీస్ సిబ్బందితో జాగర్లమూడివారిపాలెం, ముప్పవరం, భగవాన్‌రాజుపాలెం, భైటమంజులూరు గ్రామాల్లో మంగళవారం కవాతు నిర్వహించారు. మే 13న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ సూచించారు. రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులకు అవగాహన కల్పించారు. వాహన తనిఖీ చేపట్టారు.

పనులను నిరాకరించిన పారిశుధ్య కార్మికులు

రెండురోజులుగా రోడ్ల వెంటే చెత్తకుప్పలు

ఇంకొల్లు, మే 7 : ఇంకొల్లులో పారిశుధ్య కార్మికులు గత రెండు రోజులుగా విధులకు హాజరుకాకుండా నిరాకరించారు. నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో నిరసన తెలుపుతూ పనులు నిలిపివేశారు. తమకు జీతాలు చెల్లించాలని అడిగినా అధికారులు స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మేజరు పంచాయతీ అయిన ఇంకొల్లులో మూడు రోజులుగా రోడ్ల వెంబడి చెత్తకుప్పలు పేరుకుపోయాయి. గత ఐదారునెలల కిందట జీతాల చెల్లింపు విషయంలో పెద్ద ఎత్తున్న కార్మికులు నిరసనకు దిగి 30 రోజులపాటు పనులు చేయకుండా రోడ్డెక్కారు. మళ్లీ ఇప్పుడు జీతాలు సక్రమంగా చెల్లించడం లేదని పనులు నిలిపివేసారు. ఆదాయ వనరులు పుష్కలంగా ఉన్న ఇంకొల్లు పంచాయతీలో కనీసం కార్మికులకు జీతాలు కూడా ఇవ్వక పోవడం చాలా దారుణమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ జీతాలను చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

ఈదురు గాలులు

2గంటలపాటు నిలిచిన కరెంట్ సరఫరా

మార్టూరు, మే 7 : మార్టూరు మండలంలో మంగళవారం రాత్రి రెండు గంటలకు పైగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సాయంత్రం 6 గంటలకు మండలంలో భారీగా ఈదురు గాలులు వీయడంతో మార్టూరు, కోనంకి, రాజుపాలెం, నాగరాజుపల్లి ద్రోణాదుల సబ్ స్టేషన్ పరిధిలోని పలు చోట్ల విద్యుత్ తీగలు తెగిపోగా, పొలాలు వద్ద చెట్లు కొమ్మలు పడిపోవడంతో తీగలు తెగిపోయాయి. పలు ట్రాన్స్ ఫారమ్స్ వద్ద కండక్టర్ వైర్లు తెగిపోయాయి. దాంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి 8 గంటల తర్వాత విద్యుత్ అధికారులు సిబ్బందితో కలిసి మరమ్మతులు చేయించడంతో సరఫరా పునరుద్ధరించారు.

15 మంది శ్రీ గౌతమి విద్యార్థులకు ఉద్యోగాలు

చీరాల, మే 7 : శ్రీగౌతమి డిగ్రీ కళాశాలలో మంగళవారం బెంగళూరుకు చెందిన ఎక్స్ - జెనై సాఫ్ట్‌వేర్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీగౌతమి విద్యా సంస్థల డెరెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు (ఎంవీ) ఇతర ప్రతినిధులు ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కంపెనీ ప్రతనిధి కిరణకుమార్, కళాశాల ప్లేస్‌మెంట్ విభాగ ప్రతినిధి అచ్యుత్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఏడాదికి రూ.2.40 లక్షలు ప్రారంభ జీతంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు